 




# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




**Voice of the leader**

చేతికందిన పంట నీట మునిగిన వేళ.. రైతుల కష్టం చూస్తే బాధేస్తోంది. ప్రభుత్వం వెంటనే బాధిత రైతులను ఆదుకోవాలి. మూడు నెలల తర్వాత రైతురాజ్యం వస్తుంది. ప్రభుత్వం ఇచ్చే రూ.2500 ఎలా సరిపోతాయి? పేదల బతుకులు మారాలన్నా, రైతుల కష్టాలు తీరాలన్నా, రోడ్లు బాగుపడాలన్నా టీడీపీ-జనసేన ప్రభుత్వం రావాలి. రాష్ట్రంలో పంట నష్టంపై కేంద్రానికి లేఖ రాస్తా, ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకూ పోరాడుతాం.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

**యువగళం**
**జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం:
**2974 కి.మీ.**

నేటి నుంచి లోకేష్ పాదయాత్ర పున:ప్రారంభం



# మానవ వైఫల్యం వల్లే రైతులకు తీవ్ర నష్టం

## ఉల్లిగడ్డకు, ఆలుగడ్డకు తేడా తెలియని ముఖ్యమంత్రి నిర్వాకం: చంద్రబాబు

- నేను పర్యటనకు వస్తున్నానని తెలిసి నేడు జగన్ బయటకొచ్చాడు
- అహంకారంతో విర్రవీగితే తెలంగాణ పరిస్థితే ఇక్కడా
- ఈ ప్రభుత్వం పరిహారం పెంచి ఇవ్వకపోతే.. 3 నెలల తర్వాత నేనే ఇస్తాను
- తప్పు చేయకున్నా నన్ను జైలుకు పంపి క్షోభపెట్టారు
- కాలువల్లో పూడికలు తీయలేదు, రైతులకు గోనె సంచులు ఇవ్వలేదు
- తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి రైతులకు భరోసా ఇచ్చిన టీడీపీ అధినేత

4



నేటి నుంచి లోకేష్ పాదయాత్ర

## పున:ప్రారంభం

- 18న ముగింపు, 20న భోగాపురం సమీపంలో ముగింపు సభ
- హాజరుకానున్న చంద్రబాబు, పవన్, ఇరు పార్టీల అగ్రనేతలు

2



ఓటర్ల జాబితా అక్రమాలను

# ప్రక్షాళన చేయాలి

తప్పుడు ఓట్ల వివరాలను ఎత్తి చూపుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి చంద్రబాబు లేఖ

- డబుల్ ఎంట్రీలను వెంటనే తొలగించాలి
- నెల తరువాత కూడా ముసాయిదా జాబితాలో తప్పులున్నాయి
- సక్రమంగా వ్యవహరించేలా అధికారులకు ఆదేశాలివ్వాలి
- తుది జాబితాలో తప్పులు రాకుండా చర్యలు తీసుకోవాలి

2




లోపలి పేజీల్లో..

ఎన్ని లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందో కూడా చెప్పలేని ప్రభుత్వమిది: చంద్రబాబు 2

టీడీపీ-జనసేన విజయం ఖాయం మత్స్యకారులను ఆదుకునేది టీడీపీనే: అచ్చెన్నాయుడు 3

సుప్రీంలో చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై విచారణ జనవరి 19కి వాయిదా 2

పంటల బీమాలో రైతు సాక్షిగా జగన్ ద్రోహం 3

తప్పులు సవరించాకే ఓట్ల తుది జాబితా వెలువరించాలి: షరీఫ్ 6

నిరుద్యోగులకు ఎన్నికల ఎర మోసం కాదా జగన్‌రెడ్డి: ఎమ్మెల్సీ వేపాడ 7

లోక్ సభ నుండి టీఎంసీ సభ్యురాలు మహువా మొయిత్రా బహిష్కరణ 7


## విశాఖ రైల్వే జోన్ ఆలస్యానికి జగన్ ప్రభుత్వమే కారణం




### పునరుద్ఘాటించిన కేంద్ర ప్రభుత్వం

నవ్యాంధ్ర ప్రజానీకం ఎప్పటి నుంచో, ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న విశాఖ రైల్వే జోన్ వెలుగు చూడకపోవటానికి జగన్‌రెడ్డి ప్రభుత్వమే కారణ మని కేంద్ర ప్రభుత్వం పునరుద్ఘాటించింది. విశాఖపట్నం కేంద్రంగా దక్షిణ మధ్య రైల్వే జోన్ కార్యాలయానికి ఇవ్వాల్సివున్న భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఇవ్వనందునే ఈ విషయంలో ఆలస్యం జరుగుతోందని కేంద్రం మరోసారి స్పష్టం చేసింది.

- మిగతా 2లో..

ఎన్నికల ముందు నోటిఫికేషన్ల పేరుతో

## జగన్‌రెడ్డి డ్రామాలు: అశోక్‌బాబు

- గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల రాజకీయ దురుద్దేశంలో భాగమే
- పరీక్షలకు సన్నద్ధమవ్వడానికి తగిన సమయం ఇవ్వకపోవడం నిరుద్యోగుల్ని వంచించడమే
- 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఏటా డీఎస్సీ నిర్వహణ, జాబ్ క్యాలెండర్ హామీలను తుంగలో తొక్కిన జగన్

6

సుప్రీంలో చంద్రబాబు బెయిల్ రద్దు పిటిషన్‌పై

## విచారణ జనవరి 19కి వాయిదా

న్యూఢిల్లీ: స్కిల్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్ రద్దు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వచ్చే ఏడాది జనవరి 19కి వాయిదా వేసింది.. స్కిల్ కేసులో చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై గతంలో శుక్రవారానికి వాయిదా వేయగా, జస్టిస్ బేలా ఎం త్రివేది, జస్టిస్ సతీష్ చంద్రశర్మల ధర్మాసనం పిటిషన్‌పై మరోసారి విచారణ చేపట్టింది. నోటీసులు ఇచ్చినా ఇంకా కౌంటర్ దాఖలు చేయలేదని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. స్కిల్ కేసుకు సంబంధించి 17ఏ వ్యవహారంపై ఇప్పటికీ తీర్పు వెలువరించలేదని చంద్రబాబు తరపు న్యాయవాది చంద్రబాబు హరీష్ సాల్వే కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. కౌంటర్ దాఖలు చేసేందుకు తాము సిద్ధంగానే ఉన్నామని హరీష్ సాల్వే తెలిపారు. అదే సమయంలో ఈ అంశం 17ఏ తీర్పుతో ముడిపడి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సాల్వే వాదనతో ఏకీభవించిన ధర్మాసనం.. విచారణను జనవరి మూడో వారంలో చేపడతామని తెలిపింది. అయితే, తేదీ ఖరారు చేయాలని ధర్మాసనాన్ని హరీశ్ సాల్వే కోరారు. సాల్వే విజ్ఞప్తితో తదుపరి విచారణను ధర్మాసనం జనవరి 19కి వాయిదా వేసింది. జనవరి 19లోగా కౌంటర్ దాఖలు చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదిని ఆదేశించింది. ఆ కౌంటర్‌కు రిజాయిండర్ దాఖలు చేయాలని ప్రభుత్వం తరపు న్యాయవాదికి ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

## నేటి నుంచి లోకేష్ పాదయాత్ర పునఃప్రారంభం

కాకినాడ: టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర శనివారం నుంచి పునఃప్రారంభంకానుంది. తుఫాన్ నేపథ్యంలో ఈనెల 4 నుంచి పాదయాత్రకు తాత్కాలిక బ్రేక్ పడింది. పార్టీ నేతలు, క్యాడర్ తుఫాన్ సహాయక చర్యల్లో నిమగ్నం కావాల్సిన దృష్ట్యా పాదయాత్రకు విరామం ఇచ్చారు. తిరిగి శనివారం నుంచి మళ్లీ యువగళం పాదయాత్ర మొదలుకానుంది. పాదయాత్ర ఆగిన చోటు కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలోని శీలంవారిపాకలు జంక్షన్ నుంచి ఉదయం 10 గంటలకు పాదయాత్ర తిరిగి ప్రారంభం కానుంది. ఈనెల 11న తుని రూరల్ పరిధిలోని తేటగుంట హైవేపై 3వేల కిలోమీటర్ల పాదయాత్రను లోకేష్ పూర్తి చేయనున్నారు. అందుకు గుర్తుగా అక్కడే పైలాన్ ఆవిష్కరణ జరుగనుంది. ఈ పాదయాత్ర ఈ నెల 18న ముగుస్తుంది. విజయనగరం జిల్లా భోగాపురం సమీపంలో 20వ తేదీన ముగింపు సభ జరగనుంది. ఈ సభకు అనువైన స్థలం కోసం పార్టీ నేతలు అన్వేషిస్తున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సహా ఇరు పార్టీల అగ్రనేతలు ఈ సభలో పాల్గొంటారు.

## విశాఖ రైల్వే జోన్ ఆలస్యానికి జగన్ ప్రభుత్వమే కారణం

*(మొదటి పేజీ తరువాయి)*

రాజ్యసభలో తెదేపాసభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్ నిన్న లేవనెత్తిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకాన్ని ఎత్తిచూపారు. విశాఖ రైల్వే జోన్ కార్యాలయ నిర్మాణానికి ఇప్పటివరకు ఎంత మేరకు భూమిని సేకరించారు, ఇంకెంత సేకరించాలి, ఈ భూసేకరణ ఎప్పటికి పూర్తవుతుందని రవీంద్రకుమార్ ప్రశ్నించారు.

ఇందుకు సమాధానంగా.. విశాఖ రైల్వే జోన్ కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టులో (డీపీఆర్) విశాఖపట్నం సమీపంలోని ముడసర్లోవ వద్ద 52.02 ఎకరాల భూమిని అనువైనదిగా సూచించామని.. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ తమకు అందించాల్సివుందని, దీనికి సంబంధించి భూ నిర్ధారణ చేయాల్సివుందని రైల్వే మంత్రి తెలిపారు. బస్ రాపిడ్ ట్రాన్స్ పోర్ట్ సిస్టమ్ ప్రాజెక్టు కోసం గతంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భూమికి బదులుగా విశాఖ జోన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం భూమి అందించాల్సి ఉందని మంత్రి తెలిపారు.

బుధవారంనాడు లోక్ సభలో తెదేపా సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడు విశాఖ జోన్ విషయంపై అడిగిన ప్రశ్నకు ఇచ్చిన సమాధానంలో రైల్వే మంత్రి అదే సమాధానం ఇచ్చారు. అందులో విశాఖ రైల్వే జోన్ ఏర్పాటుకు రూ.106.89 కోట్లు నిధులు కేటాయించామని, కేంద్ర బడ్జెట్ లో ఇప్పటికే రూ. 10 వేల కోట్లు విడుదల చేశామని రైల్వే మంత్రి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు ప్రతిపాదించబడింది. 2019 ఎన్నికల సమయంలో ప్రధాని మోదీ కూడా ఈ మేరకు హామీ ఇచ్చారు. అయినా.. జగన్‌రెడ్డి ప్రభుత్వ అలసత్వం, నిర్లక్ష్యాల వలన విశాఖ రైల్వే జోన్ ఏర్పాటులో తీవ్ర ఆలస్యం జరిగింది. ముడసర్ లోవా రిజర్వాయర్‌పై కన్నేసిన వైసీపీ పెద్దలు తమ స్వీయ ఆర్థిక ప్రయోజనాలపై కన్నేయడంతో రైల్వేశాఖ సూచించిన భూమిని సేకరించటానికి జగన్‌రెడ్డి ప్రభుత్వం తగు చర్యలు చేపట్టలేదని ఆరోపణలు వస్తున్నాయి.

# ఎన్ని లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందో కూడా చెప్పలేని ప్రభుత్వమిది



- ఎంత పరిహారం ఇస్తారు.. ఎందరు రైతులకు బీమా చేశారు
- జగన్ సమాధానం చెప్పాలని చంద్రబాబు డిమాండ్
- రైతు ఆత్మహత్య బాధాకరమని ఆవేదన

తీవ్ర తుఫాన్ మిచౌంగ్ దెబ్బకు ఎన్ని లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందో కూడా చెప్పలేని అసమర్థ పభుత్వం రాష్ట్రంలో ఉందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. శుక్రవారం ఉమ్మడి గుంటూరు జిల్లా రేపల్లె నియోజకవర్గం నగరం మండలంలోని ఉత్తరపాలెంలో తుఫాన్ పంట నష్టాన్ని పరిశీలిం చిన చంద్రబాబు రైతులతో మాట్లాడు తూ సర్వం కోల్పోయిన రైతుల్ని పరామర్శించి, ధైర్యం చెప్పడానికి వచ్చానన్నారు. ఎక్కడ చూసిన హృదయ విదారక దృశ్యాలే కనిపిస్తున్నాయి. తాను వస్తుంటే దారిలో కిలోమీటర్ల కొద్దీ చేతికొచ్చిన పంట నీట మునిగి కనిపిస్తోందని అవేదన వ్యక్తం చేశారు. ఈ ముఖ్యమంత్రికి కొంచెం కూడా తెలివి లేదు, ఉంటే రైతులు నష్టపోకుండా చూసేవాడు. లక్షలాది మంది రైతులు నష్టపోయారు, వారు మళ్లీ కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది. ఎన్ని లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది? ఎంత మంది రైతుల పంటలకు బీమా చేశారు? ఎంత నష్ట పరిహారం ఇస్తారు? ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. తమ హయాంలో తిత్లీ, హుదూద్ తుఫాన్ల సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం మాత్రం తగ్గించగలిగామన్నారు. నాడు పది రోజుల పాటు తుఫాను ప్రాంతాల్లోనే ఉండి ప్రజల కష్టాలు తీర్చాను, నా బాధ్యతను మరచిపోలేదు. ఈ ప్రభుత్వానికి అడుగడుగునా నిర్లక్ష్యం అహంకారం.. వెరసి రైతుల పాలిట శాపంగా మారింది. తెలుగుదేశం హయాంలో పట్టిసీమ తెచ్చి రైతులను ఆదుకున్నాను. 13 లక్షల ఎకరాలకు నీరందించాలని 10 నెలల్లో పట్టిసీమ పూర్తి చేశాను. పంటలు కాపాడిన పార్టీ తెలుగుదేశం. గోదావరి నది జలాల ద్వారా కృష్ణా డెల్టాలో లక్షల ఎకరాలు సాగుబడిలోకి వచ్చింది. దుగ్గిరాలలో బసవ పున్నయ్య అనే రైతు 7 ఎకరాల్లో వరి ధాన్యం వేసి.. తుపానుతో నష్టపోయి, ఆదుకునే దిక్కులేక ఆత్మహత్య చేసుకున్నాడు. రైతు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం. బీమా ఉండిఉంటే రైతుకు భరోసాగా ఉండేది. నాలుగున్నరేళ్లుగా రైతుల జీవితాలతో ఆడుకున్నాడు. పంటలకు నీరు ఇవ్వలేదంటే రైతుల మీద కేసులు పెడతారు. మురికి కాలువ తీయలేదంటే వారిపై కేసులు పెడతారు. రోడ్లు, ఇరిగేషన్, వ్యవసాయశాఖలను విధ్వంసం చేశారు. చివరికి రాజధాని కూడా లేకుండా చేసి ఉసురు పోసుకున్నారని చంద్రబాబు విమర్శించారు.



### నేడు పర్చూరు, పెదనందిపాడుల్లో చంద్రబాబు పర్యటన

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు శనివారం ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పర్చూరు, పెదనందిపాడు మండలాల్లో పర్యటించి తుఫాన్‌కు దెబ్బతిన్న పంటలను పరిశీలించి, రైతులకు ధైర్యంచెబుతారు. శుక్రవారం రాత్రి బాపట్లలో బసచేసిన ఆయన శనివారం ఉదయం బయలుదేరి 11గంటలకు పర్చూరు మండలంలోని చెరుకూరు గ్రామంలో దెబ్బతిన్న పంటలను, పొలాలను ముంచెత్తిన పర్చూరు వాగును పరిశీలిస్తారు. అనంతరం పెదనందిపాడు మండలంలోని చిననందిపాడు గ్రామంలో నష్టపోయిన పంటలు పరిశీలించి, రైతులతో మాట్లాడతారు. తరువాత పెదనందిపాడు చేరుకుని, అక్కడినుంచి గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని, రాత్రి 8గంటలకు విమానంలో హైదరాబాద్ వెళతారు.

# ఓటర్ల జాబితా అక్రమాలను ప్రక్షాళన చేయాలి

అమరావతి: రాష్ట్రంలో అధికారపార్టీ ఇష్టానుసారం ఓట్ల జాబితాలో అవకతవకలకు పాల్పడుతోందని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోపించారు. సరైన విచారణ లేకుండానే టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి శుక్రవారం చంద్రబాబు లేఖ రాశారు. ఎలక్టోరల్ మాన్యువల్ -2023 ప్రకారం ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు జరగడం లేదని ఆ లేఖలో పేర్కొన్నారు. మాన్యువల్ ప్రకారం జనాభాపరమైన సారూప్య ఎంపికలు, ఫోటోగ్రాఫిక్ సారూప్య ఎంపికలు పరిశీలించి డబుల్ ఎంట్రీలను తొలగించాలి. కానీ, ఓటర్ల జాబితాలో అనేక నియోజకవర్గాలలో ఇప్పటికీ డబుల్ ఎంట్రీలు బయటపడుతూనే ఉన్నాయి. ఇంటింటి సర్వేలో భాగంగా బూత్ లెవల్ అఫీసర్లు (బీఎల్ఓ) గుర్తించిన మరణాల సమాచారం, రాష్ట్ర డేటా బేస్‌లోని జనన, మరణాల రిజిస్ట్రార్ సమాచారం మేరకు ఈఆర్ఓలు మరణించిన వారి ఓట్లు తొలగించాలి. కానీ, దురదృష్టవశాత్తు ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ లిస్టులో ఇప్పటికీ మరణించిన వారి ఓట్లు దర్శనమిస్తున్నాయి. రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్- 1960 ప్రకారం ఓట్లను ఇంటి నంబర్ల ప్రకారం క్రమంగా ఉండేలా చూడాలి. కానీ నేటికీ దీనికి సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అర్హత లేని వారికి సైతం ఫామ్ - 6 ద్వారా అన్‌లైన్ లో ఇష్టానుసారంగా ఓట్లు నమోదు చేస్తున్నారు. అధికార పార్టీకి అనుకూలంగా ఇష్టానుసారం ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారు. వీటిపై టీడీపీ వ్యక్తం చేసిన అభ్యంతరాలపై నేటికి దృష్టిపెట్టలేదు. ఓట్లను తొలగించేందుకు ఉద్దేశించిన ఫామ్-7 ధరఖాస్తులను నేరుగా గానీ, అన్‌లైన్‌లో గానీ గంపగుత్తగా స్వీకరించరాదు. కానీ ఈ నిబంధనను యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. అధికార వైసీపీ నేతలు గంపగుత్తగా ఫామ్-7 దరఖాస్తులు సమర్పిస్తున్నారు. ఓటుపై అభ్యంతరం లేవనెత్తి ఓట్లను తొలగించాలని కోరుతున్న వారు ఖచ్చితంగా ఆధారాలు చూపించాలి. కొన్ని నియోజకవర్గాలలో ఎటువంటి విచారణ చేయకుండా తెల్ల పేపర్‌పై పేర్లు రాసిస్తే ఓట్లను తొలగిస్తున్నారు. నేటికీ ఈఆర్ఓలు ఓటర్లకు నోటీసులు జారీ చేస్తూ ఓటర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఓట్ల మార్పులు, చేర్పులకు సంబంధించి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు ప్రకటించి నెల గడుస్తున్నా పైన పేర్కొన అనేక అభ్యంతరాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. తుది జాబితాలో ఓట్ల అవకతవకలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దీనికి సంబంధించి ఈఆర్ఓలకు, డీఈఓలకు నిర్ణీత సమయం లోగా తగు చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని చంద్రబాబు కోరారు.



రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలో చంద్రబాబు లేఖను అందజేస్తున్న టీడీపీ నేతలు ఎంఏ షరీఫ్, పరుచూరి అశోక్‌బాబు, పిల్లి మాణిక్యరావు, కోనేరు సురేష్.

# పంటల బీమాలో రైతు సాక్షిగా జగన్ ద్రోహం

# 'సాక్షి' కపట ప్రచారం

- **2018-19లో రూ.1874 కోట్లు రైతు బీమా చెల్లించిన చంద్రబాబు**
- **రూ.1263 కోట్లని కపట సాక్షి తప్పుడు రాతలు**

ఉచిత బీమా పేరుతో రైతులను నిండా ముంచిన జగన్‌రెడ్డి.. ప్రజలకు వాస్తవాలు వెల్లడించిన వారిపై ఫ్యాక్ట్ చెక్ పేరుతో తన విషపుత్రిక సాక్షి ద్వారా అబద్ధపు రాతలతో ఎదురుదాడికి దిగడం సిగ్గుచేటు. 'పంట బీమాపై తెలియక కాదు.. అతితెలివి' అంటూ విషపుత్రికలో అబద్ధాలు వల్లె వేశారు. టీడీపీ హయాంలో చెల్లించిన బీమా వివరాలు అంటూ తప్పుడు అంకెలు వేసి ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారు. పంట బీమా కింద చంద్రన్న హయాంలో 2018-19 ఏడాదిలో రైతులకు రూ.1,874.15 కోట్లు చెల్లించడం జరిగింది. జగన్ రెడ్డి విషపుత్రిక సాక్షిలో మాత్రం 2018-19 ఏడాదిలో రూ.1263.91 కోట్లే చెల్లించారంటూ అబద్ధపు రాతలు రాశారు. 2018-19లో 1,874.15 కోట్లు చంద్రన్న ప్రభుత్వం చెల్లించినట్లు లోక్ సభలో 15-09-2020న సభ్యుడు ఎస్.వెంకటేశన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

కేంద్రమే లోక్ సభలో ఎంత చెల్లించారనేది స్పష్టం చేసినా నిత్యం విషం కక్కే సాక్షి పత్రికలో మాత్రం ప్రజలను తప్పుదారి పట్టించేలా అబద్ధాల లెక్కలు చెప్పారు.



### ఉచిత బీమా పరిహారాన్ని గందరగోళంగా మార్చిన జగన్‌రెడ్డి

రైతులకు ప్రతి ఎకరాకు ఉచిత పంట బీమా సౌకర్యాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి మాట తప్పి మడమ తిప్పారు. రైతులకు సాయం మాటల్లో తప్ప చేతల్లో చూపడం లేదు. తన రైతు ద్రోహాన్ని కప్పిపుచ్చుకునేందుకు చంద్రన్న ప్రభుత్వంపై విషం జల్లుతున్నారు. నాలుగున్నరేళ్లలో 10 వరుస ప్రకృతి విపత్తులతో 60 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. సుమారు రూ.30 వేల కోట్ల విలువైన పంట ఉత్పత్తులను రైతులు కోల్పోయారు. రూ.30 వేల కోట్ల పంట నష్టం జరిగితే.. జగన్ రెడ్డి ఇచ్చింది ఈ నాలుగున్నరేళ్లలో ఇన్ పుట్ సబ్సిడీ కింద రూ.2వేల కోట్లు మాత్రమే. పంటల బీమాపరిహారం అంతా గందరగోళంగా మార్చారు. జిల్లాల వారీగా మొత్తం సాగు, బీమా చేసిన విస్తీర్ణం, మంజూరు లెక్కలు అన్నీ రహస్యంగానే చేస్తున్నారు. ఖరీఫ్, రబీల్లో బీమా చేసిన విస్తీర్ణమెంత? పథకాల వారీగా బీమా చేసిందెంతో ఎందుకు వివరాలు బహిర్గతం చేయరు? అబద్ధాలు మాని ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలి.

## యువగళం పాదయాత్ర షెడ్యూల్

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2974** కి.మీ.

**217**వ రోజు 9-12-2023) పిఠాపురం/తుని అసెంబ్లీ నియోజకవర్గాలు

**ఉదయం**

- **8.00** - శీలంవారిపాకలు జంక్షన్ నుంచి పాదయాత్ర ప్రారంభం.
- **9.30** - కోనపాపపేటలో మత్స్యకారులతో సమావేశం.
- **11.00** - శ్రీరాంపురంలో ఎస్సీలతో సమావేశం.
- **11.05** - పాదయాత్ర తుని అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశం.
- **12.05** - జీఎంఆర్ హాస్పటల్ వద్ద భోజన విరామం.
- **3.00** - కాకినాడ సెజ్ బాధిత రైతులతో ముఖాముఖి సమావేశం.

**సాయంత్రం**

- **4.00** - జీఎంఆర్ హాస్పటల్ వద్ద నుంచి పాదయాత్ర ప్రారంభం.
- **4.30** - బుచ్చయ్యపేట సెంటర్‌లో గ్రామస్తులతో సమావేశం.
- **6.00** - వాకదారిపేట సెంటర్ లో మాటామంతీ.
- **6.45** - పెరుమాళ్లపురం దివీస్ ఫ్యాక్టరీ వద్ద స్థానికులతో సమావేశం.
- **7.00** - ఒంటిమామిడి కొత్తపాకల వద్ద ఆక్వా రైతులతో సమావేశం.
- **7.45** - ఒంటిమామిడి వద్ద విడిది కేంద్రంలో బస.

### వైకాపా సర్కారు నిర్లక్ష్య వైఖరితో

## అన్నదాతల ఆత్మహత్యలు: లోకేష్

వ్యవసాయం పట్ల వైకాపా సర్కారు నిర్లక్ష్య వైఖరితో అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాలలో వరి వేసిన తులిమెల్లి బసవ పున్నయ్య పంట నష్టపోయి తీవ్రమనస్తాపంతో ఆత్మహత్యకి పాల్పడటం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. వారి కుటుంబ సభ్యులకి ప్రగాఢ సంతాపం తెలియచేశారు. బసవపున్నయ్య కుటుంబానికి తెలుగుదేశంపార్టీ అండగా ఉంటుంది. మొన్నటి వరకూ కరువుతో ఎండిన పంటలు అప్పులుచేసి కాపాడితే, తుఫాను వచ్చి మొత్తం ఊడ్చేసింది. ఆదుకోవాల్సిన సర్కారు చోద్యం చూస్తోంది. అన్నదాతలారా అధైర్యపడొద్దు, మూడు నెలలు ఓపిక పట్టండి. రైతుబంధువైన టీడీపీ-జనసేన ప్రభుత్వం వస్తుంది. మీ కష్టాలు తీరుస్తుందని లోకేష్ భరోసా ఇచ్చారు.

## కేసీఆర్‌కు విరిగిన తుంటి ఎముక

### సర్జరీ చేసిన వైద్యులు

### రెండు నెలలు విశ్రాంతి తీసుకోవాలన్న వైద్యులు

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హైదరాబాద్ సోమాజిగూడ యశోద ఆసుపత్రిలో డాక్టర్లు హిప్ రీప్లేస్‌మెంట్ ఆపరేషన్ చేశారు. కేసీఆర్ గురువారం అర్ధరాత్రి బాత్‌రూమ్‌లో కాలు జారి.. కిందపడటంతో కాలికి గాయమైంది. ఆయనను సోమాజిగూడ యశోదా హాస్పిటల్‌కు తరలించారు. పరిశీలించిన వైద్యులు కేసీఆర్ తుంటి ఎముక విరిగినట్లు గుర్తించారు. శుక్రవారం సాయంత్రం వైద్యులు...కేసీఆర్‌కు హిప్ రీప్లేస్‌మెంట్ సర్జరీ చేస్తున్నారు. కాగా, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పలువురు సందేశాలు పంపిస్తున్నారు. సర్జరీ తర్వాత కేసీఆర్ రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకుంటారు. కేసీఆర్ క్షేమంగా ఉండాలని సోషల్ మీడియాలో ప్రధాని నరేంద్ర మోదీతో పాటు పలువురు ప్రముఖులు కోరారు. పలువురు తెలంగాణ నేతలు ఆస్పత్రికి వెళ్లి హరీష్ రావుతో మాట్లాడారు. అయితే హరీష్ రావు మాత్రం పార్టీ నేతలు, కార్యకర్తలు ఎవరూ ఆస్పత్రికి ఎవరూ రావొద్దని కోరారు

## కేసీఆర్ కోలుకొని ప్రజలకు సేవ చేయాలి: పవన్ కల్యాణ్

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జారిపడి గాయమైందని తెలిసి బాధపడ్డానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. కేసీఆర్ త్వరగా... సంపూర్ణంగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. అనారోగ్య పరిస్థితులను మనోధైర్యంతో కేసీఆర్ అధిగమించాలన్నారు. కేసీఆర్ కోలుకొని ప్రజలకు సేవ చేస్తారని ఆకాంక్షించారు.

# టీడీపీ-జనసేన విజయం ఖాయం

# మత్స్యకారులను ఆదుకునేది టీడీపీనే: అచ్చెన్నాయుడు

విశాఖ: ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాద ఘటన దురదృష్టకరమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అన్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా.. మత్స్యకారులను ఎప్పుడూ ఆదుకునేది టీడీపీయే అన్నారు. విశాఖ ఫిసింగ్ హార్బర్‌లో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో బోట్లు కాలిపోయిన వారికి లక్ష రూపాయలు, పాక్షికంగా బోట్లు కాలిపోయిన వారికి రూ.50 వేలు చొప్పున శుక్రవారం పార్టీ తరపున అచ్చెన్నాయుడు సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాధి కోల్పోయిన బాధితులను ఆదుకుంటున్నామన్నారు. మత్స్యకారులను అదుకోవడంలో వైసీపీ సర్కార్ విఫలం అయింది. టీడీపీ స్పందించిన తర్వాతే ఈ ముఖ్యమంత్రి స్పందించాడు. అగ్నిప్రమాదం ఘటనపై మొదట స్పందించి ఆర్థిక సహాయం చేసింది జనసేన పార్టీనే. టీడీపీ-జనసేన ఒక్కటయ్యాయి. ఈ రెండు పార్టీలను ప్రజలు ఆదరించాలి. ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీ-జనసేన పార్టీలు అధికారంలోకి వస్తాయి. అప్పుడు బాధితులకు కొత్త బోట్లు కొనిస్తాం. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. ఎవరికీ ఒక్క లోన్ కూడా ఇవ్వలేదు. వీటివలన ఎవరికీ ఉపయోగం లేదు. తుపాన్ బాధితులను చంద్రబాబు పరామర్శిస్తుంటే.. జగన్ ఇప్పుడు నిద్ర లేచాడు. బాధితులను



ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అచ్చెన్నాయుడు విమర్శించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణబాబు, గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, దువ్వారపు రామారావు, మాజీమంత్రి కొల్లు రవీంద్ర, బండారు సత్యనారాయణమూర్తి, విశాఖ పార్లమెంట్ టీడీపీ ఇన్‌ఛార్జ్ యమ్. శ్రీభరత్, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ కోరాద రాజబాబు, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్, తెలుగు యువత నగర అధ్యక్షుడు తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ త్వరగా కోలుకోవాలి

### చంద్రబాబు, నారా లోకేష్ ఆకాంక్ష

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జారి పడటంతో తుంటి ఎముక విరిగిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో ఉన్నారు. కేసీఆర్ గాయపడటంపై టీడీపీ అధినేత చంద్రబాబు, యువనేత నారా లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు. కేసీఆర్ గాయపడ్డారనే వార్త విని ఆందోళనకు గురయ్యానని చంద్రబాబు తెలిపారు. త్వరగా, సంపూర్ణంగా ఆయన కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని చెప్పారు. గాయం నుంచి కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి స్తున్నానని నారా లోకేష్ ట్వీట్ చేశారు.

# మేమూ అదే కోరుకుంటున్నాం

### జగన్ ట్వీట్‌కు రేవంత్ స్పందన



తెలుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌తోపాటు పొరుగు రాష్ట్రాలతో స్నేహభావం కోరుకుంటున్నట్టు తెలంగాణ నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆయా రాష్ట్రాలతో అభివృద్ధిలో పరస్పర సహకారాన్ని కోరు కుంటున్నట్టు పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి అం తకు ముందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగురాష్ట్రాల మధ్య సోదరభా వం, సహకారం పరిఢవిల్లాలని మనస్ఫూర్తి గా కోరుకుంటున్నట్టు ఎక్స్ ద్వారా పేర్కొ న్నారు. దీనికి స్పందించిన రేవంత్‌రెడ్డి ఆయనకు ధన్యవాదాలు తెలుపుతూ పొరుగు రాష్ట్రాలతో స్నేహభావం, సహకారాన్ని తమ ప్రభుత్వం ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.

# మానవ వైఫల్యం వల్లే రైతులకు తీవ్ర నష్టం

## ఉల్లిగడ్డకు, ఆలుగడ్డకు తేడా తెలియని ముఖ్యమంత్రి నిర్వాకం: చంద్రబాబు



ఉమ్మడి గుంటూరు జిల్లా: ప్రకృతి విపత్తుకు మానవ తప్పిదం తోడవటం వల్లే రైతులు తీవ్రంగా నష్టపోయారని టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా రేవేంద్రపాడు, నందివెలుగు, అమర్తలూరు గ్రామాల్లో మిచౌంగ్ తుఫాన్ తో దెబ్బతిన్న పంటలను టీడీపీ నేతలతో కలిసి శుక్రవారం చంద్రబాబు పరిశీలించా రు. రైతులతో మాట్లాడి వారి కష్టాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్‌కు ఉల్లిగడ్డకు, అలుగడ్డకు తేడా తెలియదని ఎద్దేవా చేశారు. పొటాటో అంటే ఏంటని రైతుల్ని అడుగుతున్నారు.. ఇంతకంటే దారుణం ఏమైనా ఉందా? జగన్‌రెడ్డికి తప్పుడు పనులు చేయటం తప్ప ఇంకేం తెలియదు. ఇలాంటి ముఖ్యమంత్రికి రైతుల కష్టాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. విపత్తులు వచ్చినప్పుడే ప్రభుత్వ సమర్థత బయటపడుతుందన్నారు. మిచౌంగ్ తుఫాన్ తో వైసీపీ చేతకాని తనం బయటపడింది. తుఫాన్ తో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కౌలు రైతుల్ని చూస్తుంటే మనసు తరుక్కుపోతోంది. చేతికి వచ్చే సమయంలో పంట నీళ్ల పాలైంది, ఈ ఏడాది కరువు వల్ల సగం మంది రైతులు పంటలు సాగు చేయలేదు. వేసిన వారు కష్టపడి పంట నిలబెట్టుకుంటే ఇప్పుడు ఈ తుఫాన్ మింగేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### పంట బీమా ప్రీమియం కూడా చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం

వేసిన పంట నీళ్ల పాలైంది, నష్టపోయిన వారిలో ఎక్కువ మంది కౌలు రైతులే. ఎకరాకు రూ.20 వేలు కౌలు, పెట్టుబడికి మరో రూ.20 నుంచి రూ.40 వేలు ఖర్చు చేశారు. మరో 15రోజులుంటే పంట చేతికొచ్చేది కానీ తుఫాన్‌తో పంట అంతా నీటి పాలైంది. ప్రకృతి విపత్తులు సాధారణం.. కానీ ఇందులో మానవ తప్పిదం కూడా కూడా ఉంది. తుఫాన్ వస్తుందని ముందుగానే సమాచారం ఉన్నా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టలేదు. కనీసం గోనె సంచులు కూడా ఇవ్వలేదు. నేడు నేనొస్తున్నానని తెలిసి చిరిగిపోయిన సంచులు ఇస్తున్నారు. డ్రెయినేజీ వ్యవస్థకు నాలుగున్నరేళ్లలో ఒక్క రూపాయి ఖర్చు చేయలేదు, మురుగు కాలువలు గాలి కొదిలేశారు. టీడీపీ హయాంలో ఎప్పటికప్పుడు పంట కాలువల్లో పూడిక తీశాం. కానీ నేడు ఎక్కడైనా పంట కాలువల్లో పూడిక తీశారా? డ్రెయిన్స్ శుభ్రం చేశారా? మురుగునీరు పొలాల్లోకి వెళ్లి పొలాలు మునిగిపోయాయి. పంటలు మునిగి రైతులు అల్లాడుతుంటే ఇంత వరకు ప్రభుత్వ యంత్రాంగం వచ్చి నష్టాన్ని పరిశీలించలేదు. ఇక బీమా సంగతి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. పసల్ బీమా ఒక్కరికైనా వచ్చిందా? ఖరీఫ్ పంటలకు సంబంధించి జూలై 15 కి పసల్ బీమా ఖరారు చేయాలి. పోర్టల్ లో చూస్తే కేవలం 16 మంది రైతులకే పసల్ బీమా ఉంది. కనీసం పంట బీమా ప్రీమియం కూడా చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఇలాంటి సమయంలో ముఖ్యమంత్రి ప్రతిపక్షాల కంటే ముందే రైతుల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకోవాలి.తుపాను ప్రభావిత ప్రాంతాల్లో తాను పర్యటనకు వెళ్తున్నానని తెలిసే ఇప్పుడు సీఎం జగన్ హడావుడిగా బయల్దేరారన్నారు. తన పర్యటన ఖరారైతే తప్ప జగన్‌లో కదలిక రాలేదని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి నేడు చుట్టపు చూపుకోసం పర్యటనకు వెళ్లారు. తుఫాన్ బాపట్ల తీరంలో క్రాస్ అయితే జగన్ మాత్రం తిరుపతిలో తిరుగుతున్నాడు. 2014లో ఇన్‌పుట్ సబ్సిడీ ఎకరాకు రూ.10 వేలుంటే మేము రూ. 20 వేలకు పెంచాము. జగన్ వచ్చి దానిని తగ్గించేశాడు. ఐదేళ్లలో రైతులకు జగన్‌రెడ్డి ఏంచేశారు? రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా సక్రమంగా ఇవ్వలేదు. జగన్ ప్రభుత్వం పరిహారం పెంచి ఇవ్వకపోతే మూడు నెలల తరువాత అధికారంలోని వచ్చే తామే ఇస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు.

### తప్పు చేయకున్నా నన్ను జైలుకు పంపి క్షోభపెట్టారు

45 ఏళ్ల రాజకీయ జీవితంలో నేను ఏ తప్పు చేయలేదు, అలాంటి నన్ను అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టి వేధించారు. చేయని తప్పుకు ఎంతో క్షోభ అనుభవించాను. అధికారం ఉందికదా విర్రవీగొద్దు. 3నెలల తర్వాత మీ పరిస్థితి ఏంటో ఆలోచించండి. అహంకారంతో విర్రవీగిన తెలంగాణలో పరిస్థితి ఏమైందో చూడండి. రేపు రాష్ట్రంలో కూడా అదే పరిస్థితి వస్తుంది. ప్రభుత్వ వైఫల్యాల్ని ప్రశ్నించిన నాయకులు, ప్రజలపై అక్రమ కేసులు పెట్టి జైలులో వేస్తున్నారని చంద్రబాబు విమర్శించారు.

ఎక్కువ అప్పులున్న రైతుల పరంగా మన రాష్ట్రం దేశంలోనే నెం.1 స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే 2 స్థానంలో ఉంది. రైతులు ఎలా బతకాలి, ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరవాలి. నష్టపోయినవారందకీ న్యాయం చేయాలి. మీకు జరిగిన అన్యాయంపై పోరాడుదాం, మీకు నేను అండగా ఉంటా...అందరం కలిసి పోరాడుదామని హామీ ఇచ్చారు.

అంతకు ముందు మార్గమధ్యంలో మంగళగిరి నియోజకవర్గం రేవేంద్రపాడులో దెబ్బతిన్న పంటలను చంద్రబాబు పరిశీలించారు. తుఫాన్‌తో తీవ్రంగా నష్టపోయామంటూ ఉరి తాళ్లు మెడలో వేసుకుని చంద్రబాబు ఎదుట రైతులు వాపోయారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ...చేతికొచ్చిన పంట మునిగిపోయి అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట ప్రభుత్వ వైఫల్యం వల్లే నీటి పాలైంది, తుఫాన్ వస్తుందని తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైంది. తుఫాన్ తర్వాత బాధితులను ఆదుకోవటంలోనూ విఫలమైంది. తుఫాన్ వచ్చి ఇన్ని రోజులైనా పంటనష్టం అంచనా వేయలేదంటే ఈ ప్రభుత్వాన్ని ఏమనాలి? రైతులంటే ముఖ్యమంత్రికి లెక్కలేదు. పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేవరకు ప్రభుత్వాన్ని వదలిపెట్టమని చంద్రబాబు నాయుడు అన్నారు.

### ముఖ్యమంత్రిది బాధ్యతరాహిత్యం

తుఫాన్‌తో పంట నష్టపోయి రైతులు కన్నీరు పెడుతుంటే ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బాధ్యతరాహిత్యంగా వ్యవహరించటం సిగ్గుచేటని చంద్రబాబు మండిపడ్డారు. తెనాలి నియోజకవర్గంలో వరి, అరటి, మినుము, పెసలు వంటి పంటలు దెబ్బతిన్నాయి. 30వేల ఎకరాల్లో 80శాతం పంట నష్టం జరిగింది. వేమూరు నియోజకవర్గంలో 90 వేల ఎకరాల్లో పంట సాగుచేస్తే 90 శాతం పంట నష్టపోయారు. వరి అంతా నేలకొరిగింది. ఎకరాకు రూ.50వేలు ఖర్చుచేశారు, ప్రతి రైతు కన్నీటు పెట్టుకుంటున్నారు. ఇంతవరకు అధికారులు ఎవరైనా వచ్చారా? ముఖ్యమంత్రి భూమ్మీద తిరగకుండా ఆకాశంలో తిరుగుతున్నారు. రైతులు ఎవరూ కోలుకునే పరిస్థితి లేదు. జూలైలో రైతులు నారు మళ్లు వేశారు. కానీ ప్రభుత్వం నీళ్లివ్వకపోయినా కష్టపడి నీరు పారించుకుని పంట నిలుపుకున్నారు. చేతికొచ్చిన పంట తుఫాన్ దాటికి నేలపాలయ్యింది. రేపల్లె నియోజకవర్గంలో లక్ష ఎకరాల్లో పంట సాగు చేస్తే 60 వేల ఎకరాల్లో నష్టం జరిగింది. బాపట్ల నియోజకవర్గంలో 45 వేల ఎకరాలు సాగు చేస్తే 45 వేల ఎకరాల్లో నష్టం జరిగింది. ఒక్క ఈ ప్రాంతంలోనే ఇన్ని వేల ఎకరాల్లో నష్టం వాటిల్లిందంటే ఇక రాష్ట్రం మొత్తం ఎన్ని లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లివుంటుంది? హుదూద్ తుఫాన్ సమయంలో తుఫాన్ కంటే ముందుగా నేను విశాఖ వెళ్లి అక్కడి ఉండి పరిస్థితులు చక్కదిద్దా. వైసీపీ మంత్రులు సాధికార యాత్ర అంటూ తిరుగుతున్నారు. వాళ్ల మాటలు కోటలు దాటుతున్నాయి తప్ప చేతలు గడప కూడా దాట లేదు. చేతకాని పాలనతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. నాలుగున్నరేళ్ల నుంచి పంట కాలువలు బాగుచెయ్యకుండా తవ్వకుండా ఏం చేస్తున్నారు? పంట కాలువలు తవ్వితే నేడు రైతులు నష్టపోయేవారా? నాలుగున్నరేళ్లలో ఒక్క రోడ్డు అయినా వేశారా? అన్ని వ్యవస్థలు విచ్ఛిన్నం చేశారు. ప్రజా వేదికతో మొదలైన జగన్ రెడ్డి విధ్వంసం నేటికీ కొనసాగుతూనే ఉంది. మాట్లాడితే అక్రమ కేసులు పెడుతున్నారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి చదవొద్దు, ఈటీవీ, టీవీ 5 చూడొద్దని జగన్ అంటున్నారు, ఆయన సాక్షి మాత్రమే చదవాలి, సాక్షి టీవీనే చూడాలి అంట. జగన్ రెడ్డి అందర్నీ తన కోసం పనిచేసే బానిసలు అనుకుంటున్నారు. అంత అహంకారం ప్రజాస్వామ్యంలో పనికొస్తుందా? నాలుగున్నరేళ్లలో ప్రజలకు ఈయన చేసిందేంటి? తుఫాన్ వస్తుందని తెలిసినా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకోలేదు. ప్రతిపక్షం కంటే అధికార పక్షం బాధ్యతాయుతంగా ఉండాలి. కానీ ముఖ్యమంత్రి బాధ్యతాహిత్యంగా వ్యవహరిస్తున్నారని చంద్రబాబు విమర్శించారు.

### టీడీపీ ఇచ్చిన పరిహారాన్ని తగ్గించారు

టీడీపీ హయాంలో వరికి నష్టపరిహారం హెక్టారుకు రూ. 20 వేలిస్తే నేడు రూ. 15 వేలకు తగ్గించారు. ఎరువుల ధరలు, ట్రాక్టర్ ఖర్చులు పెరిగాయి. ఇప్పుడు నష్టపోయిన రైతులకు హెక్టారుకు రూ. 30 నుంచి రూ. 40 వేలు పరిహారం ఇవ్వాలి. ఈ ముఖ్యమంత్రి ఇవ్వకపోతే మరో 3 నెలల్లో టీడీపీ ప్రభుత్వం వస్తుంది. నష్టపోయిన వారందరినీ ఆదుకుంటా. ప్రజల్లో చైతన్యం రావాలి, ఈ ప్రభుత్వాన్ని నిలదీయాలి. టీడీపీ హయాంలో ఆక్వా కల్చర్ కి రూ. 30 వేలు ఇస్తే దాన్ని రూ. 8200 తగ్గించారు. కనీసం రూ. 50 వేలివ్వాలి. నాడు చనిపోయిన వారికి మేం ఇచ్చిన రూ. 5 లక్షలే ఇస్తున్నారు. మేం ఉంటే రూ. 10 లక్షలు ఇచ్చే వాళ్లం. గాయపడిన వారికి రూ. 1 లక్ష ఇచ్చాం, కానీ వీళ్లు రూ. 12,500 ఇస్తున్నారు. దాన్ని రూ. 2 లక్షలకు పెంచాలి. ఇల్లు కూలిపోతే రూ.4 లక్షలతో కొత్త ఇల్లు కట్టించాం. కానీ నేడు రూ. 1 లక్షా 80 వేలిచ్చి చేతులు దులుపుకున్నారు. రూ.1 లక్ష ఇచ్చి ఉచితంగా ఇల్లు కట్టించాలి. దెబ్బతిన్న ఇళ్లకు నాడు రూ.10 వేలిస్తే నేడు రూ.5200కు తగ్గించారు. దాన్ని రూ.20 వేలకు పెంచాలి. పశువుల షెడ్డుకు నాడు రూ.10 వేలిస్తే నేడు రూ.2 వేలిస్తున్నారు. దాన్ని రూ.20 వేలకు పెంచాలి. అరటికి మేం రూ.30 వేలిస్తే నేడు రూ. 20 వేలిస్తున్నారు, 40 వేలివ్వాలి. పత్తికి రూ. 15 వేలిచ్చాం దాన్ని తీసేశారు. రూ. 25 వేలివ్వాలి. మిరపకు మేం రూ.15 వేలిస్తే వీళ్లు దాన్ని తీసేశారు. రూ.50 వేలివ్వాలి. నాడు వేరు శనగకు రూ. 15 వేలు ఇస్తే నేడు కూడా అంతే ఇస్తున్నారు. రూ. 25 వేలకు పెంచాలి. జొన్నకు రూ.10 వేలిస్తే రూ.6500కు తగ్గించారు. మొక్కజొన్నకు రూ. 15 వేలు ఇస్తే నేడూ రూ.15 వేలే ఇస్తున్నారు. జీడిపంటకు రూ.30 వేలిస్తే రూ.20 వేలకు తగ్గించారు, రూ.50 వేలకు పెంచాలి. మేం కొబ్బరి చెట్టుకు రూ.1500 ఇస్తే నేడు రూ. 1000కి తగ్గించారు. రూ.3 వేలివ్వాలి.మామిడికి ఎకరాకు రూ. 30 వేలిస్తే రూ.20 వేలుచేశారు, రూ. 40 వేలివ్వాలి. ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు రూ 10 వేలిస్తే నేడు వీళ్లు అసలు ఇవ్వడం లేదు. దాన్ని రూ.20 వేలకు పెంచాలి. మరణించిన ఆవుకు నాడు రూ.30 వేలిస్తే నేడు తగ్గించారు. రూ.40 వేలివ్వాలి. గొర్రెలకు మేకలకు రూ.3 వేలు ఇస్తున్నారు. రూ.6 వేలు చేయాలి. తోపుడు బండ్లకు రూ.10 వేలిస్తే రూ.5 వేలు చేశారు. దెబ్బతిన్న పడవలకు రూ.1 లక్ష ఇస్తే దాన్ని వీళు తగ్గించారు. నాడు మేం దెబ్బతిన్న వలకు రూ.10 వేలిస్తే నేడు రూ.2,100 ఇస్తున్నారు, దాన్ని రూ.25 వేలకు పెంచాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

### 25 కేజీల బియ్యంతో జీవితాలు బాగుపడతాయా

నేడు జగన్ రెడ్డి బాధితులకు 25 కేజీల బియ్యం ఇచ్చామంటున్నారు. ఆ 25 కేజీల బియ్యంతో జీవితాలు బాగుపడతాయా? టీడీపీ హయాంలో నేత కార్మికులు, మత్స్య కార్మికులకు 50 కేజీల బియ్యం ఇవ్వటంతో పాటు ఖర్చులకు రూ. 5 వేలిచ్చాం. కానీ నేడు రూ. 2,500 ఇస్తారంట. వైసీపీ ప్రభుత్వం పేదల్ని అన్ని విధాల ఇబ్బందులకు గురి చేస్తోంది. నాకు భాద, ఆవేదన ఉంది. కానీ తిట్టాలంటే మనసు రావటం లేదు. ఎన్ని సార్లు చెప్పినా జగన్ రెడ్డికి అర్థం కాదు. తుఫాన్ వచ్చి ఇన్నిరోజులయ్యింది ప్రభుత్వం నుంచి బాధితులకేమైనా సాయం అందిందా? ప్రభుత్వానికి బాధ్యత లేదా? రైతులు, కౌలు రైతులు పేదలు అందరూ తీవ్రంగా నష్టపోయారు. ఈ ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన బాధ్యత అందరిపై ఉంది. హుద్ హుద్ తుఫాన్ సమయంలో కేంద్రంతో మాట్లాడి రెండోరోజు ప్రధానిని రప్పించాను. కేంద్రం కొంత సాయం అందించింది. కానీ నేడు ఈ ప్రభుత్వం కనీసం కేంద్ర బృందాన్ని కూడా పిలువలేదు. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తే కేసులు పెడతారని మౌనంగా ఉండొద్దు. అధర్మపాలనపై ధర్మంగా పోరాడుదాం. మీరు నాపైన చూపించిన అభిమానాన్ని మర్చిపోను, మీరుణం తీర్చుకుంటా. మీ అందరి సహకారంతో రాష్ట్రాన్ని గాడిలో పెడతానని చంద్రబాబు నాయుడు అన్నారు.

### ఉల్లిగడ్డ, పొటాటో ఒక్కటే కదా అన్న ముఖ్యమంత్రి..

తిరుపతి జిల్లాలో మింగ్‌చౌ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పర్యటించారు. ఈ సందర్భంగా వాకాడు మండలం బాలిరెడ్డిపల్లెలో వరద బాధితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బాధితులకు అందిస్తున్న కూరగాయల గురించి మాట్లాడుతూ కేజీ ఆనియన్, కేజీ ఉల్లిగడ్డ అని పలికారు. పక్కన ఉన్నవారు కాదు అని చెప్పగా 'పొటాటోని ఉల్లిగడ్డే' అంటారుగా అంటూ అధికారులను ప్రశ్నించారు. సీఎంకు పొటాటోని తెలుగులో ఏమంటారో తెలియకపోవడంతో అక్కడికి వచ్చిన జనం బంగాళదుంప అంటారని నవ్వుతూ సమాధానం ఇచ్చారు. చివరిగా పక్కనే ఉన్న అధికారులను పొటాటోను ఏమంటారో అడిగి బంగాళ దుంప అని స్పీచ్‌లో చెప్పారు. దీంతో ఆలుగడ్డకు, ఉల్లిగడ్డకు తేడా తెలియని సీఎం రాష్ట్రానికి పట్టిన దరిద్రం అంటూ సోషల్ మీడియాలో ట్రోల్స్ ప్రారంభమయ్యాయి.

# బాధిత రైతులకు బాబు భరోసా!







ఈ ప్రభుత్వం తమను ఆదుకుంటుందన్న నమ్మకం లేదని తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులు.. టీడీపీ అధినేత చంద్రబాబు వద్ద కన్నీళ్ల పర్యంతమయ్యారు. చంద్రబాబు శుక్రవారం ఉమ్మడి గుంటూరు జిల్లాలో రేవేంద్రపాడు, నందివెలుగు, ఉత్తరపాలెం, పాతనందాయపాలెం గ్రామాల్లో పర్యటించి తుఫాన్‌తో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా పలువురు రైతులు చంద్రబాబుకు తమ కష్టాలు చెప్పుకుని భోరుమన్నారు. ఉన్నది మొత్తం ఊడ్చుకొచ్చి పంటలపై పెట్టుబడి పెడితే మాయదారి తుఫాన్ దారుణంగా దెబ్బతీసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఇంతవరకు కనీసం జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కూడా ఎవరూ రాలేదన్నారు. మీరే ఆదుకోవాలని చంద్రబాబును వేడుకున్నారు. మెరుగైన పరిహారం కోసం అందరం కలిసి పోరాడదామని చంద్రబాబు చెప్పారు. ఈ ప్రభుత్వం పరిహారం పెంచి ఇవ్వకపోతే మూడు నెలల తరువాత అధికారంలోకి వస్తామని, అప్పుడు తానే పెంచిన పరిహారాన్ని రైతులకు అందిస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు.















## ఎన్నికల ముందు నోటిఫికేషన్ల పేరుతో

# జగన్‌రెడ్డి డ్రామాలు: అశోక్‌బాబు

- గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల రాజకీయ దురుద్దేశంలో భాగమే
- పరీక్షలకు సన్నద్ధమవ్వడానికి తగిన సమయం ఇవ్వకపోవడం నిరుద్యోగుల్ని వంచించడమే
- కనీసం 4 నెలల సమయం ఇవ్వాలి
- 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఏటా డీఎస్సీ నిర్వహణ, జాబ్ క్యాలెండర్ హామీలను తుంగలో తొక్కిన జగన్



అమరావతి: పాలనాకాలం ముగింపు దశలో జగన్ రెడ్డి సర్కార్ నోటిఫికేషన్ల పేరిట డ్రామాలు మొదలెట్టిందని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు విమర్శించారు. జగన్ ప్రభుత్వం తాజాగా గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువరించింది.. డిసెంబర్లో దరఖాస్తు చేసుకుంటే ఫిబ్రవరిలో అర్హత పరీక్ష నిర్వహిస్తామని చెబుతోందన్నారు. ఏదో మొక్కుబడిగా నోటిఫికేషన్ ఇచ్చాము.. నిరుద్యోగులు వాళ్ల బాధలు వాళ్లు పడతారు అన్నట్టుగా ప్రభుత్వ తీరు ఉందనడానికి ఇదే నిదర్శనమన్నారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తానని,ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని జగన్‌రెడ్డి నిరుద్యోగుల్ని నమ్మించాడన్నారు. ఆహామీపై ప్రతిపక్ష నేతలమైన తాము శాసనమండలిలో ప్రశ్నిస్తే,బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సమాధానమిస్తూ 2.30లక్షల ఖాళీలు లేవు... 90 వేలే ఉన్నాయి. అవి భర్తీచేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. కానీఅవేవీ ఈ ప్రభుత్వం నెరవేర్చలేదు. చివరకు తూతూ మంత్రంగా గ్రూప్స్ నోటిఫికేషన్ ఇచ్చి.. దాన్ని పూర్తి చేయడానికి కూడా ఈ ప్రభుత్వం నానా అవస్థలు పడుతోంది. నాలుగున్నర ఏళ్లలో జగన్‌రెడ్డి ఒక్క డీఎస్సీ ప్రకటించలేదు. గ్రామీణ నిరుద్యోగయువతకు ఉపాధి.. ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జగన్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యాడు. ఇంతకంటే దుర్మార్గం మరోటిఉండదని ముఖ్యమంత్రి గ్రహించాలని అశోక్‌బాబు అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఏపీపీఎస్సీ ద్వారా 4వేల ఖాళీలు.. పోలీస్ రిక్రూట్‌మెంట్ ద్వారా 6వేల ఖాళీలు భర్తీచేశాము. చంద్రబాబు ప్రభుత్వం రెండుసార్లు డీఎస్సీ నిర్వహించి 17,500ఖాళీలు భర్తీచేసింది. అవి కాకుండా ప్రైవేట్ సెక్టార్లో 5లక్షల ఉద్యోగాలు యువతకు అందించింది. ప్రైవేట్ ఉద్యోగాల కల్పన నిజమేనని వైసీపీ ప్రభుత్వమే శాసనసభలో అంగీకరించిందని అశోక్ బాబు గుర్తుచేశారు.

### ప్రణాళిక లేకుండా నోటిఫికేషన్లు ఇవ్వడం వంచించడం కాదా?

కేవలం 897పోస్టుల భర్తీకి తక్కువవ్యవధిలో గ్రూప్-2 నోటిఫికేషన్ ఇవ్వడంవల్ల నిరుద్యోగులకు ఎలాంటి ఉపయోగమో ముఖ్యమంత్రి చెప్పాలి.అది కూడా డిసెంబర్‌లో నోటిఫికేషన్ ఇచ్చి ఫిబ్రవరిలో పరీక్షలు నిర్వహిస్తామని చెప్పడం నిరుద్యోగుల్ని మోసగించడం కాదా? ఆ సమయంలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుంది.. అప్పుడు పరీక్షల నిర్వహణఎలా సాధ్యమవుతుందో ప్రభుత్వం చెప్పాలి. నిరుద్యోగుల ఆశలతో ఆటలాడేలా.. సరైన ప్రణాళిక లేకుండా నోటిఫికేషన్లు ఇవ్వడం వారిని వంచించడం కాదా?డిసెంబర్లో నోటిఫికేషన్ఇచ్చి ఫిబ్రవరిలో పరీక్షలు నిర్వహిస్తామనడం ఎవర్ని మోసగించడానికో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి. రెండునెలల్లో నిరుద్యోగులు గ్రూప్స్ పరీక్షలకు ఎలా సన్నద్ధమవుతారో..వారికి ఉండే ఇతరవిద్యార్హతల పరీక్షలు ఎలా పూర్తి చేస్తారో చెప్పాలి. ముఖ్యంగా పీజీ చదివే యువత.. గ్రూప్-2 పరీక్షలకు సన్నద్ధమయ్యే అవకాశం లేకుండా పోయిందనే చెప్పాలి.ఉపాధ్యాయ పోస్టులు దాదాపు 20 వేల వరకు భర్తీ చేయాల్సిఉంది. వాటిని ఎప్పుడు పూర్తి చేస్తాడో జగన్‌రెడ్డి సమాధానం చెప్పాలి. టీడీపీ ప్రభుత్వం ఎన్నికలకుముందు ప్రజలకోసం ప్రకటించిన పథకాల్ని,ఉద్యోగాలభర్తీ నోటిఫికేషన్లను తప్పు పట్టిన జగన్‌రెడ్డి..ఇప్పుడు తాను చేసిందేమిటో చెప్పాలి. అధికారంలోకి వస్తేఇస్తానన్న ప్రభుత్వ ఉద్యోగాలెన్ని.. ఇచ్చినవి ఎన్నో జగన్‌రెడ్డి నిరుద్యోగులకు చెప్పాలి. ప్రైవేట్ ఉద్యోగాల భర్తీలో కూడా జగన్‌సర్కార్ ఘోరంగా విఫలమైంది. కొత్తపరిశ్రమల ఏర్పాటులో దారుణంగా విఫలమైన జగన్ ప్రభుత్వం.. ఉన్న పరిశ్రమల్ని రాష్ట్రం నుంచి తరిమేయడంలో మాత్రం విజయవంతమైంది.నిరుద్యోగుల్ని జగన్ దారుణంగా మోసగించాడు కాబట్టే.. అతని మోసాలకు బలైనదాదాపు 1500మంది యువత బలవన్మరణాలకు పాల్పడ్డారు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో నివేదికలోని అంశాలే ఏపీలోని నిరుద్యోగయువత ఆత్మహత్యలకు తార్కాణం. గంజాయి, కల్తీ మద్యం ఇతర మాదక ద్రవ్యాలతో బంగారం లాంటి యువత భవితను నిర్వీర్యంచేసిన దుర్మార్గుడిగా జగన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడు. ఆఖరికి వ్యవసాయం చేసుకొని బతుకడానికి కూడా యువతకు అవకాశం లేకుండా..జగన్‌రెడ్డి వ్యవసాయరంగాన్ని కూడా పూర్తిగా నిర్వీర్యం చేశాడు.గ్రూప్-2 నోటిఫికేషన్ తేదీలు మార్చి.. యువతకు కనీసం 4నెలల సమయం ఇవ్వాలని టీడీపీ తరుపున డిమాండ్ చేస్తున్నాం. జగన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన గ్రూప్-2 నోటిఫికేషన్ కేవలం రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిందే తప్ప... నిజంగా నిరుద్యోగులకు మేలు చేయడానికి కాదని అశోక్‌బాబు తేల్చిచెప్పారు.

## రాష్ట్రంలో రూ.వేల కోట్ల టీడీఆర్ స్కామ్

- రూ.45 వేల కోట్ల నుంచి రూ.50 వేల కోట్ల కుంభకోణం
- తిరుపతిలోనే రూ.4 వేల కోట్లకు పైగా అవినీతి జరిగిందన్న ఆనం వెంకటరమణారెడ్డి



నెల్లూరు: రాష్ట్రంలో టీడీఆర్ బాండ్ల రూపంలో వేలాది రూపాయల మేర భారీ కుంభకోణం జరిగిందని టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి ఆరోపించారు. నెల్లూరులో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీఆర్ (ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్) బాండ్ల రూపంలో రూ.45 వేల కోట్ల నుంచి రూ.50 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. ఏపీలో శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ముఖ్య నగరాల్లో రూ. వేల కోట్ల వైఎస్ టీడీఆర్ స్కామ్ జరిగిందని ఆరోపించారు. ఒక్క తిరుపతిలోనే రూ.4 వేల కోట్లకు పైగా అవినీతి జరిగిందన్నారు. దీనికి టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఆయన తనయుడు అభినయ్ రెడ్డి సూత్రధారులని అన్నారు. తిరుపతిలో 18 మాస్టర్ ప్లాన్ రోడ్లను మంజూరు చేశారని, ఇందుకుగాను 2,85,406 చదరపు అడుగుల స్థలాలని సేకరించారన్నారు. వ్యవసాయ, రెసిడెన్షియల్ విలువకంటే... కమర్షియల్ స్థలాల విలువ నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుందన్నారు. తిరుపతిలో వ్యవసాయ భూములను కమర్షియల్ స్థలాలుగా చూపి దోచుకున్నారని ఆరోపించారు. ఆర్టీఐ కింద సమాచారం కోసం టీడీపీ ఎన్నిసార్లు కోరినా ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం సమాచారం ఇవ్వకున్నా... తాము తెచ్చుకోగలమని ఆనం వెంకటరమణారెడ్డి అన్నారు.

# తప్పులు సవరించాకే ఓట్ల తుది జాబితా వెలువరించాలి: షరీఫ్

- ముసాయిదా జాబితాలోని అవకతవకలు సవరించి, దొంగఓట్లు తొలగించాలి
- వైసీపీ ఆదేశాలతో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు, కిందిస్థాయి సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఈ అంశాలపైనే రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి చంద్రబాబు లేఖ రాశారు



అమరావతి: ఈ ఏడాది అక్టోబర్ 30న విడుదల చేసిన ముసాయిదా ఓట్ల జాబితా తప్పులతడకగా ఉందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు,శాసనమండలి మాజీ ఛైర్మన్ మొహమ్మద్ షరీఫ్ అన్నారు. మరణించిన వారి పేర్లు, ఒకటికంటే ఎక్కువ ఓట్లు ఉన్నవారి పేర్లు తొలగించలేదని.. డోర్ నెంబర్ ప్రకారం ఉండాల్సిన ఓట్లన్నీ ఒకే బూత్‌లో కాకుండా వేర్వేరు బూత్‌లకు కేటాయించారని.. ఫామ్-6 ప్రకారం కొత్త ఓటర్లను చేర్చకుండానే ముసాయిదా జాబితా విడుదల చేశారన్నారు. ఇలాంటి అనేక సమస్యల్ని తెలియచేస్తూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి టీడీపీ అధినేత చంద్రబాబు లేఖ రాశారన్నారు.మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో శుక్రవారం టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావుతో కలిసి షరీఫ్ విలేకరులతో మాట్లాడుతూ ఓటర్ల జాబితాలోని తప్పుల్ని సరిదిద్దాలని, అర్హులందరికీ ఓటుహక్కు కల్పించాలని కిందిస్థాయి అధికారులతో పాటు, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి కూడా టీడీపీ పలుమార్లు విజ్ఞప్తి చేసిందన్నారు. అనేకసార్లు ప్రధాన ఎన్నికల అధికారికి లేఖలు అందించింది. ఎన్నికల ప్రధానాధికారి ఇచ్చే ఆదేశాలను కిందిస్థాయి అధికారులు.. కొందరు జిల్లా కలెక్టర్లు పూర్తిగా పెడచెవిన పెడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ నేతల ఆదేశాలకు లోబడి కిందిస్థాయి అధికారులు గంపగుత్తగా ఫామ్-6, ఫామ్-7 దరఖాస్తుల్ని అప్‌లోడ్ చేస్తున్నారు. గ్రామ, మండల, నియోజకవర్గస్థాయి అధికారులు..జిల్లా కలెక్టర్లకు టీడీపీ నేతలు ఫిర్యాదు చేయడమే తప్పు..సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పరిస్థితి చేయిదాటిపోతోందని గ్రహించిన మీదట టీడీపీ అధినేత చంద్రబాబు రాష్ట్రంలో జరుగుతున్న ఓట్ల అక్రమాలపై నేరుగా కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాశారని షరీఫ్ చెప్పారు.

ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉన్న ఓటర్లు ఇప్పటికీ 3 లక్షలకు పైగా ఉన్నారని, వారిని ఎందుకు ఓటర్ల జాబితా నుంచి తొలగించలేదు. చనిపోయినవారి ఓట్లు ఎందుకు తొలగించలేదు. జనన, మరణ జాబితాను అనుసరించి చనిపోయినవారి ఓట్లు తొలగించే అవకాశం ఉన్నా కూడా అధికారులు ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. అలానే టీడీపీకి పడే ఓట్లను ఉద్దేశపూర్వకంగానే బూత్‌ల వారీగా చెల్లాచెదురు చేస్తున్నారు. ఒకే డోర్ నెంబర్లో ఉండాల్సిన ఓట్లను.. వివిధ పోలింగ్ బూత్‌లకు మారుస్తున్నారు. భార్య ఓటు ఒక చోట.. భర్త ఓటు ఒక చోట.. తండ్రి, బిడ్డల ఓట్లు వేరుచేయడం వంటి ఉదాహరణలు కోకొల్లలుగా ఉన్నాయి. ఫామ్-6 దరఖాస్తుల్ని దుర్వినియోగం చేస్తూ దొంగఓట్లు చేర్పిస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఇదే పద్ధతిలో దాదాపు 25వేలకు పైగా దొంగఓట్లు చేర్పించారు.ఫామ్-7లు గంపగుత్తగా నమోదు చేస్తూ ఉరవకొండ, పర్చూరు, కొండెపి నియోజకవర్గాల్లో టీడీపీకి పడే సాంప్రదాయ ఓట్లను తొలగిస్తున్నారు. ఇతర నియోజకవర్గాల్లో కూడా ఈసమస్య ఉంది. బీఎల్వోలతో విచారణ చేయించకుండానే ఇష్టానుసారం ఓట్లు తొలగిస్తున్నారు. ఈ విధంగా ఉన్న అనేక అభ్యంతరాలను పరిష్కరించాకే జనవరిలో తుది ఓటర్ల జాబితాను విడుదల చేయాలని ఎన్నికల సంఘానికి టీడీపీ అధినేత చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. బూత్ లెవల్ ఆఫీసర్ మొదలు నియోజకవర్గస్థాయి ఎన్నికల అధికారి.. సీఈవో(చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్) సర్దిపై చేశాకే తుది ఓటర్ల జాబితా వెలువరించాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. తప్పుల తడకలుగానే మరలా ఓటర్ల జాబితాను విడుదలచేస్తే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడం.. అధికార పక్షాన్ని ప్రోత్సహించడమే అవుతుందని కూడా ఈ లేఖలో చంద్రబాబు స్పష్టం చేశారని షరీఫ్ తెలిపారు.

## వైసీపీ నేతల ఆదేశాలతోనే: పిల్లి మాణిక్యరావు

ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగితేనే నిజాయితీపరు లు ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కుతుందని టీడీపీ అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు అన్నారు. 2019 ఎన్నికల్లో అనుసరించిన తప్పుడు విధానాలు, రాజ్యాంగ వ్యతిరేక విధానాలతోనే మరలా అధికారంలోకి రావడా నికి జగన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడు. ఇప్పటికే జగన్‌రెడ్డి పరిపాలనపై అన్నివర్గాల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఈ నేపథ్యంలో తనకు ఓటమి తప్పదని తెలిసే జగన్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో గెలవడానికి తప్పుడు మార్గాలు అనుసరిస్తున్నాడు. జగన్ రెడ్డి నేర ఆలోచనల్ని అమలు చేయడానికి కొందరు అధికారులు, కలెక్టర్లు నిస్సిగ్గుగా సహకరిస్తున్నారు. తెలుగుదేశం కార్యకర్తలు.. సానుభూతిపరుల ఓట్లను గంపగుత్తగా తొలగించడానికే కొందరు కిందిస్థాయి సిబ్బంది.. అధికారులు ఇష్టానుసారం ఫామ్-7 దరఖాస్తుల్ని దుర్వినియోగం చేస్తున్నారు. టీడీపీ ఇచ్చే ఫిర్యాదులపై స్పందించ కుండా.. వైసీపీ ఫిర్యాదులపై అధికారులు ఉత్సాహంతో పనిచేస్తున్నారు. వాలంటీర్ల ద్వారా సేకరించిన సమాచారంతో సరిపోల్చి... కావాలనే టీడీపీ ఓట్లను తొలగిస్తున్నారు. ఒక ఇంటిలో ఉండే ఓట్లన్నీ ఒకే బూత్ లో ఉండాలని ఎన్నికల నిబంధనలు చెబుతుంటే.. వైసీపీకి కొమ్ముకాస్తున్న అధికారులు, కిందిస్థాయి సిబ్బంది అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. ఈ విధంగా కొందరు అధికారులు తప్పుల మీద తప్పులు చేస్తున్నా రాష్ట్ర ఎన్నికల సంఘం వారి విషయంలో ఎందుకు కఠినంగా వ్యవహరించడంలేదు? తెలంగాణలో ముఖ్యమంత్రి కాబోయే వ్యక్తిని కలిశాడని డీజీపీని ఎన్నికల సంఘం సస్పెండ్ చేసింది. అదే మాదిరి ఏపీలో తప్పులు చేస్తున్న అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు? ఆధారాలు .. సాక్ష్యాలు ఉన్నా ఎందుకు ఉపేక్షిస్తోంది? ఓటర్ల జాబితాలోని అవకతవకలు.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అధికారులు, సిబ్బందిపై టీడీపీ ఇచ్చిన ఫిర్యాదులపై రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందో కూడా తక్షణమే పూర్తి వివరాలు బయటపెట్టాలని మాణిక్యరావు డిమాండ్ చేశారు.

# నిరుద్యోగులకు ఎన్నికల ఎర మోసం కాదా జగన్‌రెడ్డి?

## - ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు సూటిప్రశ్న

విశాఖపట్నం: ఎన్నికలకు ముందు నోటిఫికేషన్ల పేరుతో నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎర వేస్తున్నారని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు విమర్శించారు. విశాఖలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు తాను అధికారంలోకి వస్తే ఏపీపీఎస్సీ ద్వారా 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకటించి ప్రతీ సంవత్సరం ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని వాగ్దానాలిచ్చారని గుర్తు చేశారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం 2021లో జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రకటించినా అది అమలు కాలేదు. గ్రూప్-2లో 182 పోస్టులు భర్తీకి 2022 మార్చిలో ప్రభుత్వం జీవో ఇచ్చింది. పోస్టులు పెంచాలని నిరుద్యోగులు రోడ్డెక్కితే చివరకు ఈ ఏడాది డిసెంబర్ 7న గ్రూప్-2లో 897 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేశారు. ఎన్నికలకు 6నెలలు ముందు ఏది ప్రారంభించినా అది ప్రజలను మోసం చేయడమేనని గతంలో జగన్ మోహన్‌రెడ్డే వ్యాఖ్యానించారు. మరి ఎన్నికలకు 3 నెలలు ముందు నోటిఫికేషన్ ఇవ్వడమనేది నిరుద్యోగులను మోసం చేయడం కాదా అని చిరంజీవిరావు ప్రశ్నించారు.

### వయో పరిమితి పెంచాలి

ప్రొహిబిషన్-ఎక్సైజ్ సబ్‌ఇన్స్పెక్టర్ ఉద్యోగాలకు గరిష్ఠ వయోపరిమితి 28 సంవత్సరాలు. 5 సంవత్సరాల నుండి ఉద్యోగ నోటిఫికేషన్ రాకపోవడంవల్ల వేల సంఖ్యలో ఈ ఉద్యోగానికి పోటీపడేవాళ్లు అర్హత కోల్పోయారు. కాబట్టి వీరికి వయో పరిమితిని పెంచాల్సి ఉంది. మిగతా ఉద్యోగాలకు గరిష్ఠ వయోపరిమితి 42 సంవత్సరాలు. గతంలో 2018లో నోటిఫికేషన్ ఇచ్చిన పుడు కూడా వయో పరిమతి 42సంవత్సరాలు. ఈ 5 సంవత్సరాలో నోటిఫికేషన్ లేక కొన్నివేల మంది వయస్సు మీరి అర్హతను కోల్పోతున్నారు. వీరికికూడా వయో పరిమితిని పెంచాల్సిన అవసరం ఉందని చిరంజీవిరావు అన్నారు.

ప్రిలిమినరీ పరీక్ష నుండి మెయిన్స్‌కు అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు 1:12 లేదా 1:15 లేదా 1:50ల లో ఏనిష్పత్తిలో తీసుకునేది నోటిఫికేషన్లో స్పష్టంగా తెలియజేయలేదు. తగిన సమయంలో కమిషన్ నిర్ణయించిన నిష్పత్తిలో అభ్యర్థులను మెయిన్స్ పరీక్షకు షార్ట్ లిస్ట్ చేస్తారని మాత్రమే నోటిఫికేషన్లో పేర్కొన్నారు. దీని వలన అభ్యర్థులు ప్రిలిమినరీ పరీక్షను ఎంత స్థాయిలో, ఎంత సమయంలో కేటాయించి చదవాలో తెలియక అయోమయంలో ఉన్నారు. మెయిన్స్ పరీక్ష ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తారా..కంప్యూటర్ ఆధారిత పరీక్షాఅనేది కూడా కమిషన్ తెలియపరచకపోవడం వల్ల పరీక్ష విషయంలో స్పష్టత లేదంటూ అభ్యర్థులు గందరగోళానికి గురవుతున్నారని చిరంజీవిరావు అన్నారు.

జాబ్ క్యాలెండర్ 2021లో ప్రకటించిన రెండున్నరేళ్లకు నోటిఫికేషన్ ఇచ్చారంటే ప్రభుత్వం నిరుద్యోగులను ఎంత చిన్న చూపుచూస్తున్నది, నిరుద్యోగుల జీవితాలతో ఎలా ఆడుకుంటున్నది తెలుస్తోంది. రోస్టర్ పాయింట్లు, పేస్కేల్ వివరాలు,అర్హత వయస్సు, విద్యార్హతలు, ఫీజు వివరాలు, ఖాళీల బ్రేక్‌అప్ వివరాలు ఏవి కూడా నోటిఫికేషన్లో పొందు పర్చకుండా 21తేదీ లోపు వెబ్ సైట్ ద్వారా తెలియజేస్తామని పేర్కొన్నారంటే నోటిఫికేషన్ జారీ చేయడంలో ప్రభుత్వ చిత్తశుద్ధి తెలుస్తోందని చిరంజీవిరావు విమర్శించారు.



### 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో.....

2016లో.. 78 గ్రూప్-1 పోస్టులు, 982-గ్రూప్-2 పోస్టులు, 2018లో.. 169 గ్రూప్-1 పోస్టులు,292 గ్రూప్-2 పోస్టులుకలిపి మొత్తం 247 గ్రూప్-1 పోస్టులు, 1274 గ్రూప్-2 పోస్టులు నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేశారు. వీటితోపాటు JLs, DL, AE, AEE, ASO, ASWO, ATWO, ABWO పోస్టులు భర్తీ చేశారు. మెగా డీఎస్సీల ద్వారా వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశారు. ప్రైవేటు రంగంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించారు. నేడు నిరుద్యోగుల్లో ఉపాధి లేక వలసపోవడం, అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనడం, మానసిక ఒత్తిడికి లోనైవడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయి. ప్రమాద మరణాలు - ఆత్మహత్యల సమాచార వార్షిక నివేదిక ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2022లో 8,908 మంది ఆత్మహత్యలు చేసుకుంటే వారిలో 364మంది నిరుద్యోగులే. అంటే రాష్ట్రంలో రోజుకి ఒక నిరుద్యోగి ఆత్మహత్య చేసుకుంటున్నాడని చిరంజీవిరావు ఆవేదన వ్యక్తం చేశారు.

ఎన్నికలకు 3నెలల ముందు నోటిఫికేషన్‌ఇచ్చి ప్రిపరేషనుకు సమయం కూడా ఇవ్వకుండా అభ్యర్థులకు ఎలా న్యాయం చేస్తారు? 1000 నుండి 1500 ఉద్యోగాలకు నోటిఫికేషన్ వస్తుందని భావిస్తే కేవలం 897 పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడం ఏమిటి? నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ఎక్కడ ప్రకటించారు? ప్రకటించినా అమలైందా. JL, DL, DYEO, ASO, ASWO, ABWO, ATWO, AEE ఉద్యోగాల పరిస్థితి ఏమిటి? మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఎప్పుడు? ఇప్పటి వరకు 5 సంవత్సరాలలో ఎన్ని ఖాళీలు ఏర్పడ్డాయి. మీరు ఎన్ని ఖాళీలు భర్తీ చేస్తున్నారు? ఇంకా ఎన్ని ఖాళీలు ఉన్నాయని చిరంజీవిరావు ప్రశ్నించారు.

గరిష్ఠ వయో పరిమితిని పెంచాలని, ప్రిలిమినరీ నుండి మెయిన్‌కు అభ్యర్థులను ఏ నిష్పత్తిలో ఎంపిక చేస్తున్నది ముందుగానే స్పష్టం చేయాలని,మెయిన్స్ పరీక్ష ఆఫ్‌లైన్.. లేదా ఆన్‌లైన్‌లో నిర్వహించేది ముందుగానే తెలియజేయాలని, మిగతా ఉద్యోగాలకు చెందిన నోటిఫికేషన్లు కూడా జారీ చేయాలని, లక్షలాది మంది ఎదురుచూసే మెగా డీఎస్సీని ప్రకటించాలని, ఉద్యోగ ఖాళీలపై శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని చిరంజీవిరావు డిమాండ్ చేశారు.

---

### లోక్ సభ నుండి టీఎంసీ సభ్యురాలు

# మహువా మొయిత్రా బహిష్కరణ

- ప్రశ్నలకు డబ్బులు తీసుకున్నారని ఎథిక్స్ కమిటీ రిపోర్టు
- లోక్ సభలో రిపోర్టు నివేదన, సభ్యత్వం రద్దు ఒకే రోజున
- సభా నిర్ణయాన్ని ప్రశ్నించిన మొయిత్రా, ప్రతిపక్ష పార్టీలు



లోక్ సభ సభ్యురాలిగా అనుచిత ప్రవర్తనకు పాల్పడ్డారన్న ఆరోపణతో టీఎంసీ సభ్యురాలు మహువా మొయిత్రా సభ నుంచి బహిష్కరింపబడ్డారు. సభలో ప్రశ్నలు లేవనెత్తడానికి ఆవిడ ఒక పారిశ్రామికవేత్త నుంచి డబ్బు తీసుకున్నారని మొయిత్రాపై ఆరోపణ వచ్చింది. ఈ ఆరోపణపై లోక్ సభ ఎథిక్స్ కమిటీ విచారణ జరిపి దాన్ని నిర్ధారించి, ఆవిడను సభ నుంచి బహిష్కరించాలని సిఫార్సు చేసింది. కమిటీ రిపోర్టును నిన్న లోక్ సభలో ప్రవేశపెట్టగా దానిపై చర్చ జరిగిన అనంతరం మొయిత్రా బహిష్కరణను సభ ఆమోదించింది. "మహువా మొయిత్రా అనైతికంగా ప్రవర్తించారని, అందువలన ఆమె లోక్ సభలో కొనసాగటం ఎంత మాత్రం అనుచితం కాదని ఎథిక్స్ కమిటీ తీసుకున్న నిర్ణయంతో సభ అంగీకరిస్తోందని" చర్చ తరువాత లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.

### ఆరోపణ నేపథ్యం

తమ లోక్ సభ లాగిన్ వివరాలను పారిశ్రామికవేత్త దర్శన్ హీరనందానికి తెలిపి ఆయన నుంచి డబ్బు, కానుకలు మహువా మొయిత్రా తీసుకున్నారని, ఆ లాగిన్ వివరాలను దుర్వినియోగం చేసి ఆయన గౌతమ్ అదాని, ఆయన కంపెనీలకు వ్యతిరేకంగా లోక్ సభలో ప్రశ్నలు లేవనెత్తారని అడ్వకేట్ జై అనంత్ దెహద్రాయి ఫిర్యాదు చేయగా, బీజేపీ సీనియర్ లోక్ సభ సభ్యుడు నిశికాంత్ దుబే దాన్ని స్పీకర్ కు పంపారు. ఈ ఆరోపణను ఎథిక్స్ కమిటీకి పంపగా విచారణ జరిపి మొయిత్రా బహిష్కరణకు కమిటీ సిఫార్సు చేసింది. ఈ కమిటీ మొయిత్రాని కూడా ప్రశ్నించింది.

### అభ్యంతరాలు

సభలో జరిగిన చర్చలో మాట్లాడేందుకు అవకాశం దక్కని మొయిత్రా సభ వెలుపల మాట్లాడుతూ తమ సభ్యత్వం రద్దుపై తీవ్ర అభ్యంతరం తెలిపారు. తనపై చేసిన ఆరోపణలకు ఎట్టి ఆధారాలు లేవని.. కేవలం తన లాగిన్ వివరాలను పంచుకున్నానన్న ఆరోపణలతో బహిష్కరించారని.. సభా నిర్ణయం 'కంగారూ కోర్టు' తీర్పులా ఉందని ఆవిడ వ్యాఖ్యనించారు. మొయిత్రా మాట్లాడేటప్పుడు కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధి ఆవిడ పక్కనే ఉన్నారు.

495 పేజీలతో కూడిన ఎథిక్స్ కమిటీ రిపోర్టును పరిశీలించటానికి లోక్ సభ సభ్యులకు అరగంట సమయం మాత్రమే ఇచ్చారని, ఇది అన్యాయమని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ అభ్యంతరం తెలిపారు. మొదటిసారిగా 2019 ఎన్నికల్లో లోక్ సభకు ఎన్నికైన మహువా మొయిత్రా పలు విషయాలపై అనర్గళంగా మాట్లాడుతూ కొద్దికాలంలోనే పేరుగాంచారు.

# రైతులకు ఎకరాకు రూ. 50 వేలు ఇవ్వాలి: పురందేశ్వరి



ఏలూరు: తుపాను కారణంగా రాష్ట్రంలో పంటలు బాగా దెబ్బతిన్నాయని భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి అన్నారు. ఏలూరు జిల్లా భీమడోలు మండలం పూళ్లలో ఆమె పర్యటించారు. వర్షానికి తడిసిన ధాన్యం రాశులను పరిశీలించారు. అనంతరం పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ ఏపీ మంత్రులెవరూ రైతులను పరామర్శించిన దాఖలాల్లేవని విమర్శించారు. రైతు భరోసా కేంద్రాలు నామమాత్రంగా తయారయ్యాయి. తడిసిన ధాన్యం మొత్తం కొంటామన్న భరోసా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వట్లేదు. నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం చెల్లించాలి. రంగు మారిన, తడిసిన ప్రతి గింజనూ కొనుగోలు చేయాలి. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ వైఫల్యం కనిపిస్తోంది. గోనె సంచులు సైతం సకాలంలో రైతులకు అందట్లేదని పురందేశ్వరి ఆరోపించారు.

---

### ఆరు గ్యారంటీల అమలుపై

# స్పీడ్ పెంచిన రేవంత్ ప్రభుత్వం

### నేటి నుంచి అమల్లోకి రెండు పథకాలు



హైదరాబాద్:ఆరు గ్యారంటీల అమలుపై రేవంత్ ప్రభుత్వం స్పీడ్ పెంచింది. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 గ్యారంటీల అమలుపై సీఎం రేవంత్‌రెడ్డి తొలి సంతకం చేశారు. 6 గ్యారంటీల అమలుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. శనివారం అసెంబ్లీ వాయిదా తర్వాత అసెంబ్లీ ప్రాంగణం నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.అనంతరం అక్కడి నుంచి నిమ్స్‌కు వెళ్లి రూ.10 లక్షలకు పెంచిన ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించనున్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పదిలక్షలతో ఆరోగ్యశ్రీ పథకం అమలుచేస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం విదితమే

### నేటి నుంచి మహిళలకు ఆర్టీసీలో ప్రయాణం ఉచితం

రాష్ట్రంలో బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో శనివారం మధ్యాహ్నంనుంచి ఉచిత ప్రయాణం కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.ఎన్నికలకు ముందు మహిళలకు హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకంలో ఈ ఉచిత బస్సు ప్రయాణం ఉంది.ఈ నేపథ్యంలో దీనిని అమలులోకి తేనున్నారు. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

స్థానికత గుర్తింపు కార్డు చూపించి బస్సులో ప్రయాణంచేయవచ్చునని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారన్నారు. శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు అసెంబ్లీ ప్రాంగణం నుంచి ఈ పథకాన్ని ప్రారంభించనున్నట్లు సజ్జనార్ చెప్పారు. ప్రజా రవాణా చారిత్రాత్మక నిర్ణయమని, ఈ పథకం ద్వారా ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఇది మహిళా సాధికారతకు దోహదపడుతుందని వ్యాఖ్యానించారు. కరోనా తర్వాత ప్రయివేటు వాహనాల సంఖ్య పెరిగిందని, దీంతో ఆర్టీసీపై తీవ్ర ప్రభావం పడిందన్నారు. పెరుగుతున్న ప్రయివేటు వాహనాల వల్ల కాలుష్యం పెరుగుతోందని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళలకు రక్షణ ఉంటుందన్నారు.

పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు రాష్ట్ర సరిహద్దు వరకు ఎక్కడికైనా ప్రయాణం చేయవచ్చునని చెప్పారు. మహిళలకు ప్రయాణం సమయంలో జీరో టిక్కెట్ ఇస్తామన్నారు. ఐదారు రోజుల తర్వాత జీరో టిక్కెట్ ప్రింటింగ్ చేస్తామన్నారు. కొన్ని రోజుల సమీక్ష అనంతరం బస్సులు పెంచడంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచుతామన్నారు.

# ప్రజలను కడు పేదలుగా మారుస్తున్న జగన్‌రెడ్డి పాలన

- రాజకీయాలు చూడకుండా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం
- 5వ డివిజన్ లో 50 వేలు విలువ చేసే బండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ తూర్పు (చైతన్యరథం) : జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలోని చిరువ్యాపారులకు ఉపాధి లేక వారు కాళ్ళమీద వారు నిలబడానికి అవకాశాలు లేక అల్లాడుతున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. శుక్రవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 5వ డివిజన్లో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. డివిజన్లోని నిరుపేద కుటుంబాలకు చెందిన పార్టీ కార్యకర్తలకు జి.మల్లేశ్వరి, గూడురు రవీలకు రూ.30వేల విలువ చేసే తోపుడు బండ్లు, ఎస్. నరసయ్యకు రూ.20 వేల విలువ చేసే గూడు రిక్షాను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తన సొంత నిధులతో కొనుగోలు చేసి వారికి ఉచితంగా అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల పేరు చెప్పి జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం 26 దళితుల సంక్షేమ పథకాలను రద్దు చేసిందన్నారు. లక్ష రూపాయల సబ్సిడీతో బ్యాంకు నుంచి రుణం ఇచ్చి దళితులను ఆదుకున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని అన్నారు. జీవనోపాధి కోసం తోపుడు బండ్లు, బడ్డీకొట్లు ఇస్తే సరిపోయిందా అని విమర్శలు చేసిన వారు కూడా ఇప్పుడు తమ విధానాలను కాపీ కొట్టి తోపుడు బండ్లు, బడ్డీకొట్లు అందచేస్తున్నారని చెప్పారు. రాజకీయమంటే దాడులు, దౌర్జన్యాలు కాదని, సేవా కార్యక్రమాల్లో ఒకరి ఒకరు పోటీ పడాలని, అదే సమాజానికి మంచిదన్నారు. తోపుడు బండ్లను తయారు చేసే వారు నిద్రపోవడానికి కూడా అవకాశం లేనంతగా వారికి జీవనోపాధి దొరికిందన్నారు. జగన్మోహన్రెడ్డి పాలనలో పేదలు మరింత కడు పేదలుగా మారుతున్నారని చెప్పారు.

ఒకరిని ఒకరు తిట్టిపోసుకోవడం రాజకీయం కాదని పేద ప్రజలకు సహాయం చేయడమే రాజకీయం అని ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు చేప్పడమే కాకుండా చేసి చూపించారన్నారు. క్యాన్సర్ రోగులకు ఉచితంగా వైద్యసేవలు అందించడానికి నందమూరి తారక రామారావు క్యాన్సర్ అసుపత్రిని ఏర్పాటు చేస్తే




ఆ ఆసుపత్రిని నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని చెప్పారు. టీడీపీ హాయంలో ప్రభుత్వం నుంచి సహాయం అందచేయడంతో పాటుగా క్యాన్సర్ ఆసుపత్రి ద్వారా ఉచితంగా వైద్య సేవలను అందచేశామని చెప్పారు. రాజకీయాలే కాకుండా ప్రజలకు ఉచితంగా సేవ చేశామని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గర్వంగా చెప్పుకుంటామని అన్నారు.

వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ విజయం సాధించి అధికారంలోకి రావడం తథ్యమని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నందిపాటి దేవానంద్, షేక్. షరీఫ్, కోడూరు సుబ్రమణ్యం, గుడిపాటి కెనడీ, దోమకొండ రవి, రాచమళ్ల ఆంజనేయులు, కొల్లూరి సాయి, ఎస్.రామకృష్ణ, వీరభద్రరరావు, తంగిరాల ఏసోబు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తుకు మానవతప్పిదం తోడవడం వల్లే తీవ్ర నష్టం

- రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి
- గుడివాడ టీడీపీ ఇన్ ఛార్జ్ వెనిగండ్ల రాము డిమాండ్



గుడివాడ (చైతన్యరథం): "ప్రకృతి విపత్తుకు మానవతప్పిదం తోడవడం వల్లే తీవ్ర పంట నష్టం జరిగింది. తుపాను బాధిత ప్రాంతాల్లో పరిస్థితి తీవ్ర ఆవేదన కలుగుతోంది. చేతికందిన పంట నీటమునిగిన వేళ రైతుల కష్టం చూస్తే బాధేస్తోంది. ప్రభుత్వం వెంటనే బాధిత రైతులను ఆదుకోవాలి." అని గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ వెనిగండ్ల రాము డిమాండ్ చేశారు. నాలుగో రోజు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. గుడివాడ రూరల్ మండలంలోని పంట పొలాలను పరిశీలించి రైతులను ఓదార్చారు. వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే పంట కాలువల్లో పూడిక తీయకుండా అన్నం పెట్టే రైతుతో ప్రభుత్వం ఆటలాడుతోందని వెనిగండ్ల రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. సకాలంలో పంటకాలువల్లో పూడిక తీయలేదని, రైతులకు గోనెసంచులు ఇవ్వలేదని ఇది ముమ్మాటికి మానవతప్పిదంతో సంభవించిన నష్టమేన్నారు. వ్యవసాయంపై అవగాహనలేని ప్రభుత్వం వల్ల రైతులు సర్వం కోల్పోయరని, ఆర్.బికే కేంద్రాలు ఎందుకు పనికిరాకుండా పోయాయని రాము మండిపడ్డారు. తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వమే వెంటనే కొనుగోలు చేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.40 వేలు ఆర్థిక సాయం చేయాలని వెనిగండ్ల రాము డిమాండ్ చేశారు. నీట మునిగిన వరి పైరు, మొలకలు వచ్చిన వరి పనలను చూపిస్తూ పలువురు రైతులు వెనిగండ్ల రాము వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. తుపాను సంభవించి నాలుగు రోజులు గడిచినా ఇప్పటి వరకు రైతులను పరిశీలిచేందుకు కనీసం గ్రామ విఆర్వో కూడా రాలేదని, కాలవల్లో గత నాలుగేళ్లగా పూడికతీత చేపట్టకపోవడంతో మురుగు నీరు పంట పొలాల్లోకి చేరిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం పరిహారం అందించే వరకు తమ పోరాటం ఆగదని రాము రైతులకు భరోసా కల్పించారు.

## జగనన్న ఇలాకాలో నీట మునిగిన ఇళ్లు

- పేదవాడికి అనుకూలమైనటువంటి గృహం ఏర్పాటు చేయలేని మంత్రి జోగి
- పరిశీలించిన నియోజకవర్గ టీడీపీ నాయకులు



పెడన (చైతన్యరథం): బంటుమిల్లి మండలం బంటుమిల్లిలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రి ఇలాకాలో జగన్ అన్న కాలనీలో నీట మునిగిన ఇళ్లను పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కాగిత కృష్ణ ప్రసాద్, పెడన నియోజకవర్గ పరిశీలకులు సొదరబోయిన ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు కూనపరెడ్డి వీరబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా కాగిత మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇళ్ల పంపిణీ చేశాం,ఇళ్ల స్థలాలు ఇచ్చాం,30 లక్షల ఇళ్లు కట్టించాము, మట్టి తొలి మెరక వేయించాము ,ఇల్లు నిర్మించాము అని గొప్పలు చెబుతూ ఈ నాలుగు సంవత్సరాలు ఏ ఒక్క పేదవాడికి కూడా నివాసయోగ్యమైన ఇళ్ల స్థలము గాని ఇల్లు గాని కట్టించిన పాపాన లేదు అని కాగిత అన్నారు... ఈ బంటుమిల్లి జగనన్న కాలనీలో సుమారు పేదలకు 700 ఇళ్ల స్థలాలు మంజూరు చేసినారు కానీ ఈరోజు వరకు చిన్నపాటి వర్షం వచ్చినా నిలబడటానికి లేదు, మొన్న వచ్చిన తుఫాన్ వల్ల కాలనీ పూర్తిగా మునిగిపోవడం జరిగింది... మేరక పనులు నిమిత్తం రెవిన్యూ వారు గానీ ,హౌసింగ్ డిపార్ట్మెంట్ వారు గానీ కోట్ల రూపాయలు వెచ్చించి పూడిక పనులుకు బిల్లులు చెల్లించినారు ..కానీ ఎటువంటి ప్రయోజనం లేదు ఈ కాలనీలో... ఎందుకని అంటున్నామంటే ఈ వైసీపీ పాలనలో గోరింత పనులు చేసి కొండంత పనులు చేశామని చెప్పుకునే నాయకులు తప్ప పేదవాడికి ఉపయోగపడే ఏ పని కూడా చేయని ఈ వైసీపీ ప్రభుత్వం,ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అని కాగిత అన్నారు. ఈ పెడన నియోజవర్గ శాసనసభ్యులు మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి అయినటువంటి ఈ జోగి రమేష్ పేదవాడికి అనుకూలమైనటువంటి గృహ వసతి కల్పించలేని మొట్టమొదటి మంత్రి ....ఎందుకు అంటున్నాము అంటే ఈ నియోజకవర్గంలో ఇసుక మాఫియా గాని ,గంజాయి మాఫియా గాని ,పేకాట శిబిరాలు గాని, సముద్ర తీర ప్రాంతంలో ఆక్రమించుకొనటం గాని, ఈయనకి మించిన ఘనుడు లేడు అని ఈ మధ్యకాలంలో వార్తాపత్రికల్లో కొన్ని టీవీ ఛానల్ లో మనం చూస్తున్నాం... కానీ ఇంకా అబద్దాలు చెప్పి ప్రజలని మోసం చేయాలని ఈ జోగి రమేష్ ఇంకా అబద్ధపు మాటలు చెబుతూ ప్రజలను నమ్మించాలని రైతులను మోసం చేయాలని చెప్తున్నారు. ఈయన గృహ నిర్మాణ శాఖామంత్రిగా ఉండి కూడా ఈయన నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూడా గృహప్రవేశం చేయకపోవడం హాస్యాస్పదంగా ఉంది. కానీ జోగి రమేష్ మాటలు ఈ రాష్ట్రంలో కోటలు దాటే విధంగా మాట్లాడుతారు కానీ పేదవాడికి లబ్ధి చేకూర్చే విధంగా ఈ మంత్రి గాని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ ఏమాత్రం కూడా పట్టించుకున్న పాపాన లేదు అని కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి అంగర రంగనాథ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండినూరు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బోర్రాకాని,యూత్ కార్యదర్శి కొండ మైనార్టీ నాయకులు మాజీ సర్పంచ్ అమీర్, జిల్లా కార్యదర్శి అక్బర్, ఎండి నజీర్, భూపతి రమేష్, మల్లంపూడి సర్పంచి రేవు శ్రీనివాసరావు మరియు టీడీపీ నాయకులు ఈ కాలనీ పరిశీలించడం జరిగింది.

## గిరిజన రైతులను ఆదుకోవాలి

- రాష్ట మాజీ ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యుడు కొండారెడ్డి నరహరివర ప్రసాద్

వేమూరు (చైతన్యరథం): మిగ్ జాం తుఫాను విపత్తు కారణంగా తీవ్రంగా నష్టపోయిన రైతులను పరామర్శించేందుకు వచ్చిన టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ కలిసి వినతి పత్రం అందజేశారు. వేమూరు నియోజకవర్గంలో మిగ్ జాం తుఫాన్ విపత్తు కారణంగా తీవ్ర పంట నష్టం కలిగిన రైతులను పరామర్శించేందుకు చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఈ పర్యటనలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహర ప్రసాద్... చంద్రబాబును కలిసి రాష్ట్రంలో గిరిజన రైతులు తుఫాను



కారణంగా తీవ్రంగా నష్టపోయారని, గిరిజన రైతులను ఆదుకోవాలని కోరారు. గిరిజన రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇవ్వడం సంతోషంగా ఉందని నరహరి వర ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

## పంట కాలువలో పూడికతీత



కొత్తపేట (చైతన్యరథం): ఇటీవల కురిసిన వర్షాలకు కొత్తపేట శివారు చిన్న గూళ్ళ పాలెం గ్రామంలో పంట చేలు మునిగిపోయి నీరు నిల్వ ఉండిపోయింది. పంట కాలవలో డొంకలు పేరుకుపోయి నీరు దిగకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారు. రైతుల అవస్థలు చూసిన కంఠంశెట్టి శ్రీనివాసరావు జె.సి.బి తీసుకుని వెళ్లి డొంకలో బాగు చేసి పూడిక తీసివేత పనులు చేయించారు.. చిన్న గూళ్ళ పాలెం రైతులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉపాధి పనులు సరిగా చేయకపోవడంతో పంట బోది లో మట్టి పేరుకుపోయి పంట పండించేటప్పుడు నీరు సరిగా అందలేదు. ఇప్పుడు వర్షం నీరు దిగడం లేదు. పనులు చేయించేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం కారణంగా ఇటువంటి పరిస్థితులు వస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో చిన్న గూళ్ళ పాలెం రైతులు పాల్గొన్నారు..

# టీడీపీకి బలం కార్యకర్తలే ! : నారాయణ

- ప్రతి టీడీపీ కార్యకర్త సైనికుల్లా పని చేద్దాం
- టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ
- నెల్లూరు 6, 7వ డివిజన్లలో ఓటర్ల జాబితాపై రివ్యూ మీటింగ్



నెల్లూరు (చైతన్యరథం) : తెలుగుదేశంపార్టీకి అండదండ, బలం బలహీనత కార్యకర్తలే అని, పార్టీ శ్రేణుల కోసం అధిష్టానం ఏమి చేసేందుకైనా సిద్ధమేనని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు 6, 7వ డివిజన్ల పరిధి జేనిగలవారివీధిలోని టీడీపీ కార్యాలయంలో నారాయణ శుక్రవారం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో కలిసి బీఎల్ఏలు, బూత్ కన్వీనర్లు, టీడీపీ శ్రేణులతో ఓటర్ల జాబితాపై రివ్యూ సమావేశం నిర్వహించారు. జాబితాలో నూతన ఓటర్లను చేర్పించడం, సవరణలు, మార్పులపై టీడీపీ నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు. స్వేచ్ఛాయుత ఎలక్షన్ జరగాలంటే దొంగ ఓట్లను అరికట్టాలని సూచించారు. అన్ని డివిజన్లలో సమగ్రంగా ఓటర్ల జాబితాపై పరిశీలన చేసి..., క్షేత్రస్థాయిలో టీడీపీ మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ శ్రేణుల శ్రేయస్సే ధ్యేయంగా అధిష్టానం నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పార్టీకి అండదండ, బలం బలహీనత కార్యకర్తలే అని తెలిపారు. ప్రజాశ్రేయస్సు కోసం టీడీపీ శ్రేణులు అహర్నిశలు శ్రమించాలని సూచించారు. ప్రజల ఆశీర్వదంతో రామన్న 2024 ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా ముందుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని దిశానిర్దేశం చేశారు. అన్ని డివిజన్ల పరిధిలో ఓటర్ల జాబితాపై సమగ్ర పరిశీలన చేపట్టాలన్నారు. ఎక్కడ కూడా దొంగ ఓటు అనేదే లేకుండా చేసేందుకు క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. పగడ్బంధీగా ఓటర్ల జాబితాపై సర్వే చేయాలని సూచించారు. అదేవిధంగా నూతన ఓటర్ల చేరిక, చేర్పులు, మార్పుల గురించి ప్రజలతో చర్చించాలన్నారు. ఎవరికి ఎక్కడ ఇబ్బంది వచ్చినా టీడీపీ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు, నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, రాష్ట్ర కార్యదర్శి, క్లస్టర్ ఇంఛార్జి పమ్మిడి రవి కుమార్ చౌదరి, బీఎల్ఏలు, బూత్‌కన్వీనర్లు, టీడీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలంటూ కేంద్ర మంత్రికి ఎంపీ కేశినేని వినతి

- న్యూఢిల్లీలో వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)



విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మిచౌంగ్ తుఫాను వల్ల అపార పంట నష్టం జరిగి రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని వారిని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందున కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలంటూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండాకి విజయవాడ ఎంపీ కేశినేని నాని వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో తుఫాను సృష్టించిన బీభత్సాన్ని తెలుపుతూ విజయవాడ పార్లమెంటు నియోజకవర్గంలోని వేలాది ఎకరాలలో పంట నష్టం జరిగి రైతులు ఇబ్బందులు పడుతున్న తీరును కేంద్రమంత్రికి వివరించారు.వరి ,మిర్చి ,పత్తి , మొక్కజొన్న, బొప్పాయి, అరటి , మామిడి వంటి పంటలకు తీవ్ర నష్టం వాట్టిల్లడం వల్ల రైతులు ఆర్థికంగా సమస్తం కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. తడిసిన, రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమవ్వడంతో వారి కష్టాలు పట్టించుకునేవారు లేకుండా పోయారని కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిస్థితి అంచనా వేసి రైతాంగాన్ని వెంటనే ఆదుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని ఎంపీ కేశినేని నాని కోరారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): ఇటీవల తుపాను కారణంగా పంట నీటమునిగి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్రశేషు డిమాండ్ చేశారు. జంగారెడ్డిగూడెం మండల తెలుగు రైతు అధ్యక్షులు ఏలికే వర ప్రసాదుతో కలిసి స్థానిక శ్రీనివాసపురం అక్కంపేట గ్రామాల వైపున ఉన్న పంట పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా నీట మునిగిన వరి, పొగాకు, మొక్కజొన్న మిర్చి పొలాలను ఆ రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసపురం గ్రామానికి చెందిన పలువురు రైతులు తుపానుతో తాము పూర్తిగా సర్వం కోల్పోయామని కన్నీటి పర్యంతమైయ్యారు. ఉల్లికి, అలుగడ్డకు తేడా తెలియని మన ఫస్ట్ క్లాస్ స్టూడెంట్ ముఖ్యమంత్రి రైతులను వెంటనే ఆదుకొని ఎకరాకు రూ.50వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పాదం గొప్పదనం ఈ 5 సంవత్సరాల పాలన మొత్తం అయితే అతివృష్టి లేదా అనావృష్టి అని వరి, పొగాకు, మిర్చి, అరటి, బొప్పాయి, ఇలా అన్ని రకాల పంటలు నష్టపోయిన పరిస్థితిలో రైతులకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల తరపున పోరాటానికి సిద్ధమని హెచ్చరించారు. పంటలను పరిశీలించిన వారిలో టీడీపీ నాయకులు రాగాని శ్రీను, దంసెల్లి ఆంజనేయులు, పులపాకుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దగాకోరు ప్రభుత్వంపై దండెత్తేందుకు బెబ్బులిలా చంద్రబాబు వస్తున్నాడు కాస్కో జగన్ రెడ్డీ



- పల్నాడు గడ్డపై నుంచి చదలవాడ సవాల్

నరసరావుపేట (చైతన్యరథం): నరసరావుపేటలో జరగనున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడి సభకు సంబంధించిన స్థలాన్ని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు, టీడీపీ నాయకులు పరిశీలించారు. నాలుగున్నర సంవత్సరాలుగా జగన్‌రెడ్డి చేస్తున్న దగా, ద్రోహాన్ని ఎండగట్టడమే లక్ష్యంగా చంద్రబాబు ప్రజల్లోకి వస్తున్నారని చదలవాడ పేర్కొన్నారు. ప్రజాక్షేత్రంలో చంద్రబాబు తిరగకుండా చేసేందుకు కుట్రలు చేసిన జగన్‌రెడ్డి, బొక్కబోర్లా పడ్డారన్నారు. చంద్రబాబు బయటకు వచ్చిన రోజు నుండి కూడా జగన్‌రెడ్డికి కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు. దగాకోరు ప్రభుత్వంపై దండెత్తేందుకు బెబ్బులిలా చంద్రబాబు వస్తున్నాడు కాస్కో జగన్ రెడ్డీ అంటూ పల్నాడు గడ్డ పై నుండి చదలవాడ సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, వేల్పుల సింహాద్రి యాదవ్, నల్లపాటి రాము, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, కొల్లి బ్రహ్మయ్య, కడియం కోటి సుబ్బారావు, గొట్టిపాటి జనార్ధన్ బాబు, కుమ్మేత కోటిరెడ్డి, చింతిరాల బాలు, కొర్నేపాటి సంజీవరావు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల ఆశలు మరొకసారి ఆవిరి చేసిన ప్రభుత్వం

- పత్రికా ప్రకటనలో మండిపడ్డ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మిర్జా మాజేద్



పామర్రు (చైతన్యరథం): నిరుద్యోగుల ఆశలపై ప్రభుత్వం మరోసారి నీళ్లు చల్లిందని, నాలుగున్నరేళ్ల అనంతరం రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని లక్షల్లో ఉన్న నిరుద్యోగులకు కేవలం పదుల సంఖ్యలో ఉద్యోగ భర్తీ నియామక ప్రకటన విడుదల చేయడం దుర్మార్గమని రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు మిర్జా మాజేద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన పోస్టుల సంఖ్యను చూస్తే ఎక్కడా కూడా 200కు పైగా పోస్టులకు ఎంట్రన్స్ టెస్ట్ కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి శిక్షణ తీసుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. బిసి, ఎస్సి, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలు కోచింగ్ తీసుకుంటున్నారని, వారి సంఖ్యలో వేలలో ఉంటే... ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటనలో సంఖ్యలేమో 1000 లోపుగా ఉన్నాయన్నారు. అదేవిధంగా గ్రూప్-2 నియామకాలకు సంబంధించి మెయిన్స్ పరీక్ష తేదీని ఇప్పుడు ప్రకటించలేదని, ఫలితంగా మెయిన్స్ పరీక్ష ఉంటుందా? లేదా? అనే అనుమానం నిరుద్యోగుల్లో కలుగుతోందన్నారు. రాబోయే ఎలక్షన్లలో దృష్టిలో ఉంచుకొనే జగన్ ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ నియామకాలపై ఇప్పటి వరకు ఊసే లేదని, గ్రూపు 1, గ్రూపు 3,గ్రూప్ 4 వివిధ ప్రభుత్వ శాఖలో ఉన్నటువంటి ఖాళీగా ఉన్న వేల సంఖ్యలో పోస్టులను భర్తీ చేయాలని మిర్జా మాజేద్ డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే వేలాది రూపాయలు కోచింగ్ సెంటర్లకి చెల్లించి ఆంధ్రప్రాంత నిరుద్యోగులు భవిష్యత్తు కోసం చాలా ఆవేదన పడుతున్నారని, ప్రభుత్వము మరిన్ని నోటిఫికేషన్లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలి

అవనిగడ్డలో టిడిపి, సిపిఐ, జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిరసన
పాల్గొన్న మండలి బుద్ధ ప్రసాద్, రామకృష్ణ, రత్నగోపాల్, శేషుబాబు

అవనిగడ్డ (చైతన్యరథం): మిచాంగ్ తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ తెలుగుదేశం, సిపిఐ, జనసేన పార్టీల ఆధ్వర్యంలో రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, జనసేన నాయకులు రత్న గోపాల్, శేషుబాబులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఉపసభాపతి బుద్ధ ప్రసాద్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... పూర్తిగా వ్యవసాయ మీద ఆధారపడిన నియోజకవర్గం అవనిగడ్డ అని అతివృష్టి వచ్చినా, అనావృష్టి వచ్చినా ముందుగా నష్టపోయేది కూడా అవనిగడ్డ నియోజకవర్గమేనని అన్నారు. నియోజకవర్గంలో ఆపద వచ్చినప్పుడు ఆదుకున్న ప్రభుత్వాలు ఎన్నో ఉన్నాయని, గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులు అందరూ ప్రకృతి విపత్తుల సమయంలో నియోజకవర్గానికి వచ్చి క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులను కలిసి, రైతులను ఓదార్చి, న్యాయం చేయడానికి ప్రయత్నం చేశారని అన్నారు. కానీ జగన్మోహనరెడ్డి మాత్రం ఎన్నిసార్లు వరదలు, తుపానులు వచ్చినా చేసిందేమి లేదన్నారు. కనీసం మంత్రులు కూడా వచ్చి రైతులను పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఇటీవల వచ్చిన తుఫానుతో రైతులు పూర్తిగా ధైర్యాన్ని కోల్పోయారని, వర్షాలకు పంట పొలాలు పూర్తిగా నీట మునిగి దెబ్బతిన్న పరిస్థితి ఈ నియోజకవర్గంలో నెలకొందిని, వంట పూర్తిగా దెబ్బతినడంతో ధైర్యాన్ని కోల్పోయి వరప్రసాద్ అనే రైతు పంటను ట్రాక్టర్లతో తొక్కించాడని అన్నారు. అంటే రైతులు ఎంతగా ఆవేదన చెందుతున్నారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. అనేకమంది రైతులు ప్రస్తుత పరిస్థితులలో ఆత్మహత్యలే శరణ్యంగా భావిస్తున్నారని, వారిని అలాంటి స్థితికి జగన్ తీసుకొచ్చాడని మండిపడ్డారు. అధైర్య పడవద్దు, మీకు న్యాయం చేస్తామని, నష్టపరిహారం అందిస్తామని జగన్ ప్రభుత్వం రైతులకు భరోసా కల్పించడం లేదని అన్నారు. ఈ నేపథ్యంలో రైతులకు మనోధైర్యం కల్పించడానికి మీ వెనక మేమున్నామని చెప్పడానికి టిడిపి, జనసేన, సిపిఐ ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని, ప్రభుత్వం మెడలు వంచడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.



# మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఎంపికకు పరిశీలకులను నియమించిన బిజెపి

ఢిల్లీ : రాజస్థాన్, మధ్యప్రదేశ్ మరియు ఛత్తీస్‌గఢ్‌లకు ముఖ్యమంత్రులను ఎన్నుకునే దిశగా అడుగులు వేస్తున్న బిజెపి శుక్రవారం తన శాసనసభా పక్షాల నాయకుల ఎంపికను పర్యవేక్షించడానికి పరిశీలకులను నియమించింది. పార్టీ ప్రధాన కార్యదర్శులు సరోజ్ పాండే, వినోద్ తావ్డేలతో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రాజస్థాన్ వెళ్లనుండగా, హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, ఓబీసీ మోర్చా చీఫ్ కే లక్ష్మణ్, బీజేపీ జాతీయ కార్యదర్శి అశా లక్రా మధ్యప్రదేశ్‌లో ఎంపికను పర్యవేక్షిస్తారు. కేంద్రమంత్రులు అర్జున్ ముండా, సర్బానంద సోనోవాల్, ప్రధాన కార్యదర్శి దుష్యంత్ కుమార్ గౌతమ్ ఛత్తీస్‌గఢ్‌లో కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి పదవికి పోటీ పడుతున్న వారిలో ఒకరైన - మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజేతో సన్నిహిత సంబంధాలను కలిగి ఉన్న సీనియర్ నాయకుడు రాజ్‌నాథ్ సింగ్‌ను నియమించడం కేంద్ర నాయకత్వం ఎంపిక కోసం ఏకాభిప్రాయాన్ని రూపొందించడానికి ఆసక్తిగా ఉందని సూచిస్తుంది. బిజెపి తన ప్రభుత్వాలకు నాయకత్వం వహించడానికి నాయకులను ఎంచుకునే సమయంలో కుల సమతుల్యతను దృష్టిలో ఉంచుకుంటుందనడానికి పరిశీలకుల ఎంపిక ఒక సూచన అని పార్టీ వర్గాలు సూచించాయి.

# ఉల్లి ఎగుమతులపై వచ్చే మార్చి వరకు నిషేధం



ఢిల్లీ: 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి కేంద్రం మార్చి 2024 వరకు ఉల్లిపాయల ఎగుమతిని నిషేధించింది. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) గురువారం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. నోటిఫికేషన్ ప్రకారం, ఉల్లిపాయల ఎగుమతి విధానం 'ఉచిత' నుండి నిషేధించబడింది. శుక్రవారం నుంచి నిషేధం అమల్లోకి రాగా.. మూడు షరతులతో ఉల్లి ఎగుమతులకు అనుమతించనున్నారు. ఇంకా, కింది మూడు షరతులలో ఏదైనా ఒకదానిని నెరవేర్చిన తర్వాత ఉల్లిపాయల సరుకులను ఎగుమతి చేయడానికి అనుమతించబడుతుంది: ఈ నోటిఫికేషన్‌కు ముందు ఉల్లి ఎగుమతి చేసేందుకు వివిధ దశల్లో అనుమతులు తీసుకొని ఉన్న వ్యాపారస్తులకు మాత్రమే అనుమతి లభిస్తుంది. అది కూడా ఎగుమతి వ్యవధి జనవరి 5, 2024 వరకు మాత్రమే ఉంటుందని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. గురువారం నాడు జాతీయ స్థాయిలో సగటున ఉల్లి ధర కేజీకి 57 రూపాయలుగా నమోదైంది. ఇది గత ఏడాది ఇదే సమయంతో పోల్చితే దాదాపు 97 శాతం అధికం.

# రోడ్డు వేసి...నకిలీ టోల్ పెట్టి..75 కోట్లు కొట్టేసి..!

## - గుజరాత్‌లో ఘరానా మోసం



అహ్మదాబాద్: గుజరాత్‌లో మరోసారి 'నకిలీ' వ్యవహారం కలకలం రేపింది. మోర్బీ జిల్లాలో కొందరు మోసగాళ్లు బైపాస్ రోడ్డును నిర్మించి... మధ్యలో టోల్ ప్లాజా ఏర్పాటు చేశారు. ఏకంగా ఏడాదిన్నర పాటు వాహనదారుల నుంచి టోల్ వసూలు చేసి రూ. కోట్లు దండుకున్నారు. వివరాల్లోకి వెళితే. మోర్బీ, కచ్ జిల్లాలను కలిపే 8ఏ నంబరు జాతీయ రహదారిపై వాఘసియా టోల్ ప్లాజా ఉంది. అయితే ఈ టోల్ ప్లాజా తగలకుండా ఉండేందుకు కొందరు వాహనదారులు పక్కనే ప్రత్యామ్నాయంగా ఉన్న మరో మార్గంలో వెళ్తుండేవారు. దీన్ని గమనించిన కొందరు మోసగాళ్లు... ఈ మార్గంలో నిరుపయోగంగా ఉన్న ఓ సిరామిక్ ఫ్యాక్టరీని అద్దెకు తీసుకున్నారు. దానికి ఇరువైపులా హైవే వరకు బైపాస్ రోడ్డును నిర్మించి... ఫ్యాక్టరీలో టోల్ ప్లాజాను ఏర్పాటు చేశారు. దాదాపు ఏడాదిన్నర నుంచి ఈ 'నకిలీ టోల్ ప్లాజా'ను నడిపిస్తున్నట్లు సమాచారం. హైవేపై ఉన్న టోల్ ప్లాజా ఛార్జీల కంటే తక్కువగా వసూలు చేయడంతో వాహనదారులు కూడా దీనిపై ఎవరికీ ఫిర్యాదు చేయలేదని తెలుస్తోంది. దీనిపై ఇటీవల స్థానిక మీడియాల్లో వార్తలు రావడంతో ఈ నకిలీ టోల్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. దీంతో స్థానిక అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఐదుగుర్ని అరెస్టు చేశారు. నిందుతుల్లో ఒకరు రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి కాగా... పాటిదార్ వర్గానికి చెందిన ప్రముఖ నేత కుమారుడు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఏడాదిన్నర కాలంలో ఈ నకిలీ టోల్ ప్లాజాతో నిందితులు వాహనదారుల నుంచి దాదాపు రూ.75కోట్లు వసూలు చేసినట్లు స్థానిక మీడియా కథనాల సమాచారం. అయితే దీని గురించి స్థానిక అధికారులకు తెలిసినా... ఎలాంటి చర్యలు తీసుకోలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా... గుజరాత్‌లో ఇలా "నకిలీ" వ్యవహారం వెలుగులోకి రావడం ఇదే తొలిసారి కాదు. ఇటీవల దాహోద్ జిల్లాలో ఓ నకిలీ ప్రభుత్వ ఆఫీసు గుట్టు బయటపడింది. దాన్ని ఛేదించగా.. జిల్లాలో అలాంటివి మరో ఆరు నకిలీ కార్యాలయాలున్నట్లు తెలిసి పోలీసులు విస్తుపోయారు. ప్రభుత్వ ఆఫీసులంటూ ప్రజలను నమ్మించి నిందుతులు గత కొన్నేళ్లుగా రూ.18కోట్లు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఓ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సహా పలువుర్ని పోలీసులు అరెస్టు చేశారు.

# 24 గంటల్లో 9 మంది శిశువులు మృతి

## - పశ్చిమబెంగాల్లో ఘోరం




కోల్‌కతా: 24 గంటల వ్యవధిలో 9 మంది శిశువులు మృతి చెందడం కలకలం సృష్టిస్తోంది. వారితో పాటు రెండేళ్ల చిన్నారి కూడా ప్రాణాలు కోల్పోయింది. పశ్చిమ్ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ వైద్య కళాశాలలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. దీనిని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ మరణాలకు గల కారణాలను గుర్తించేందుకు దర్యాప్తు కమిటీ ఏర్పాటు చేసింది. ప్రాథమిక నివేదిక ప్రకారం... ఆ చిన్నారులంతా పోషకాహార లోపం, అతి తక్కువ బరువుతో ఉన్నారని, ఒకరు తీవ్రమైన హృద్రోగ సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిసింది. మృతి చెందిన శిశువుల్లో ముగ్గురు ముర్షిదాబాద్ వైద్య కళాశాలలో జన్మించారని, మిగిలిన శిశువుల్ని చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ఇక్కడకు తీసుకువచ్చారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. అప్పుడు వారికి ఆరోగ్యం క్షీణించిందని, మెరుగైన చికిత్స నిమిత్తం ఇక్కడకు తరలించారని పేర్కొన్నాయి. అలాంటి కేసుల్లో చికిత్స కోసం కొంచెం సమయం కావాలని, కానీ అప్పటికే సమయం మించిపోయిందని చెప్పాయి. జాంగిపుర్ సబ్ డివిజనల్ ఆసుపత్రిలో కొద్దిరోజులుగా పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని, దాంతో చిన్నారులను ముర్షిదాబాద్‌కు రిఫర్ చేశారని సంబంధిత అధికారులు మీడియాకు తెలిపారు. గత నెల రోజుల వ్యవధిలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి 880 మంది శిశువులను మెరుగైన చికిత్స నిమిత్తం ముర్షిదాబాద్ ఆసుపత్రికి రిఫర్ చేసినట్లు వెల్లడించారు. అలాగే ఈ ఘటనకు సంబంధించి నివేదికను వైద్యశాఖ ఉన్నతాధికారులకు పంపినట్లు తెలుస్తోంది. కాగా పసిపిల్లల మృతి వార్త స్థానికంగా తీవ్ర ఆందోళన రేకెత్తిస్తోంది. ఇతర ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న తమ పిల్లల క్షేమం పట్ల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

# విచారణకు ముందు ఎక్కువ రోజులు జైల్లో ఉంచలేం!

## - సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు



ఢిల్లీ : విచారణకు ముందు నిందితులను ఎక్కువ రోజులు జైలులో ఉంచడం సరైన చర్య కాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో నిందితుడిగా ఉన్న పెర్నాడ్ రికార్డ్ ఇండియా ప్రతినిధి బినోయ్ బాబు బెయిల్ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం... ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా దర్యాప్తు సంస్థల వ్యవహారశైలిపై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్వీఎన్ భట్టి ధర్మాసనం పలు వ్యాఖ్యలు చేసింది. "విచారణకు ముందు నిందితులుగా ఉన్న వ్యక్తులను ఎక్కువ కాలం జైలులో ఉంచడం సరైంది కాదు. నిందితులపై ఈడీ, సీబీఐ చేసిన ఆరోపణల మధ్య వ్యత్యాసం ఉంది. ఈ విచారణ ఎలా సాగుతుందో తెలియడం లేదు" అని జస్టిస్ సంజీవ్ ఖన్నా వ్యాఖ్యానించారు. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన బినోయ్ బాబు గత 18 నెలలుగా జైలులో ఉన్నారు. ఇదే విషయాన్ని బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఆయన తరపు న్యాయవాది హరీష్ సాల్వే సుప్రీం ధర్మాసనానికి తెలియజేశారు. ఈ సందర్భంగా బినోయ్ బాబు బెయిల్ పిటిషన్‌లో లేవనెత్తిన అంశాల ఆధారంగా ఆయనకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

# కృత్రిమ మేధలోనూ భారత్ ముందంజ : మోదీ



ఢిల్లీ : ఇతర దేశాలకు కొన్ని తరాల సమయం పట్టేంత అభివృద్ధిని భారత్ కేవలం కొన్నేళ్లలోనే సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఈ మేరకు ఆయన లింక్డ్‌ఇన్‌లో ఓ పోస్టు పెట్టారు. ఈ సందర్భంగా గ్లోబల్ పార్ట్‌నర్‌షిప్ ఆన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమ్మిట్-2023కు ప్రజలను ఆహ్వానించారు. దీనిని కృత్రిమమేధ రంగంలో భారీగా అభివృద్ధి సాధించేందుకు అవసరమైన కీలక కార్యక్రమంగా అభివర్ణించారు. ఏఐలో చురుకైన భాగస్వామం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. భారత్ అద్భుతమైన స్టార్టప్ వాతావరణం ఉన్న యువ దేశమన్నారు. "గత పదేళ్లలో భారతీయులు టెక్నాలజీ సాయంతో గణనీయమైన అభివృద్ధి సాధించారు. అతి స్వల్ప సమయంలోనే భారత్ దీనిని అందుకోవడం అతిశయోక్తి కాదు" అని మోదీ తన పోస్టులో పేర్కొన్నారు. అదే విధంగా కృత్రిమ మేధా రంగంలో ముందడుగుమే ప్రజలను బలోపేతం చేయాలనుకుంటున్నా మన్నారు. దేశంలో వైద్యం అందరికీ అందుబాటులో తేవడం... వ్యవసాయంపై అందరికీ మెరుగైన సమాచారం అందేలా చూడటమే లక్ష్యమని మోదీ పేర్కొన్నారు. భారత్ సహ వ్యవస్థాపక దేశంగా ఉన్న జీపీఏఐ ఫోరం ఐరోపా సమాఖ్య, మరో 28 దేశాలను ఈ వేదికపైకి తెస్తోందని మోదీ పేర్కొన్నారు. కృత్రిమ మేధ అభివృద్ధి, వినియోగం విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించేలా మార్గనిర్దేశం చేసేలా కలిసి పనిచేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐ ఎక్స్‌పో కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కృత్రిమ మేధపై దృష్టిపెట్టింది. ఇటీవల డీప్‌ఫేక్ వీడియోలు, ఫొటోలు కొత్త సమస్యలను సృష్టిస్తున్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీనే స్వయంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిని ధ్రువీకరించుకునే వ్యవస్థ దేశంలో చాలామంది వద్ద లేదన్నారు.

## కెనడాలో భారతీయ చిత్రాలు ప్రదర్శిస్తున్న థియేటర్లలో కలకలం



కెనడాలో భారతీయ చిత్రాలను ప్రదర్శిస్తున్న మూడు థియేటర్లలో అగంతుకులు గుర్తు తెలియని పదార్థాన్ని స్ప్రే చేయడంతో కలకలం రేగింది. ప్రేక్షకులు అసౌకర్యానికి గురవడంతో అధికారులు వారిని థియేటర్ల నుంచి ఖాళీ చేయించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రేటర్ టొరంటో ప్రాంతంలో హిందీ చిత్రాలను ప్రదర్శిస్తున్న మూడు థియేటర్లలో మంగళవారం 3గంటల వ్యవధిలో ఈ ఘటనలు చోటుచేసుకున్నాయి. ముసుగులు ధరించిన ఇద్దరు వ్యక్తులు స్ప్రే చేసి పారిపోయినట్లు తెలిపారు. దీని ప్రభావంతో కొందరు ప్రేక్షకులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలుసుకున్న అధికారులు అక్కడికి వచ్చి ప్రేక్షకులను బయటకు తరలించారు. అస్వస్థతకు గురైనవారికి చికిత్స అందించారు. ఖలిస్థానీ ఉగ్రవాదానికి సంబంధించి భారత్, కెనడాల మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఈ ఘటనపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది. నిందితుల ఫోటోలను పోలీసులు విడుదల చేశారు. మాస్కులు, హుడ్స్‌లో ఉన్న ఇద్దరు వ్యక్తులు థియేటర్లో తెలియని, ఏరోసోల్ ఆధారిత, చికాకు కలిగించే పదార్థాన్ని గాలిలోకి పిచికారీ చేయడంతో చాలా మంది సినిమా ప్రేక్షకులు ఇబ్బందులకు గురయ్యారని పోలీసులు తెలిపారు.

## సౌదీలో కూలిన ఫైటర్ జెట్ ఇద్దరు దుర్మరణం



సౌదీ అరేబియా వైమానిక దళం జెట్ గురువారం తూర్పు ప్రాంతంలో శిక్షణా సమయంలో కూలిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు సిబ్బంది మరణించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. మిలిటరీ అధికార ప్రతినిధి బ్రిగేడియర్ జనరల్ తుర్కీ అల్-మాలికీ ప్రకారం, సౌదీ అరేబియా తూర్పు ప్రావిన్స్‌లోని ధాహ్రాన్ నగరంలోని కింగ్ అబ్దుల్ అజీజ్ ఎయిర్ బేస్ వద్ద శిక్షణా మిషన్ సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు గురువారం నివేదించారు. ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు రాలేదు. రాజ్యానికి తూర్పున ఉన్న దహ్రాన్లోని కింగ్ అబ్దుల్ అజీజ్ ఎయిర్ బేస్‌లో శిక్షణా మిషన్లో ఈ ప్రమాదం సంభవించిందని తుర్కీ అల్-మాలికీ తెలిపారు.

F-15SA అనేది మెక్ డొన్నెల్ డగ్లస్ ఫైటర్ జెట్‌కి ఒక రూపాంతరం, ఇందులో రాష్ట్రం దాని విమానాల సంఖ్యలో డజన్ల కొద్దీ ఉన్నాయి. అల్-మాలికీ క్రాష్కు గల కారణాలను దర్యాప్తు చేయడం ప్రారంభించిందని, మరణించిన సిబ్బంది కుటుంబాలకు సంతాపాన్ని వ్యక్తం చేసింది.

# మోదీపై ప్రశంసలు కురిపించిన పుతిన్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మరోసారి భారత ప్రధాని నరేంద్రమోడీపై ప్రశంసలు కురిపించారు. భారత-ప్రజల ప్రయోజనాల కోసం మోదీ కఠిన నిర్ణయాలు తీసుకుంటారని పుతిన్ కొనియాడారు. రష్యా, భారత్ మధ్య లోతైన బంధాలకు ఆయన విధానాలే గ్యారంటీ అని వ్యాఖ్యానించారు. ఓ ఇంటర్వ్యూలో భాగంగా అయన హిందీలో మాట్లాడటం విశేషం.

'భారత్, భారత ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా మోదీపై ఒత్తిడి తీసుకురావడం అసాధ్యం. ఆయన ప్రభుత్వంపై అలాంటి ఒత్తిడి ఉంటుందని నాకు తెలుసు. అయితే ప్రజల కోసం ఆయన తీసుకునే కఠిన వైఖరిని చూసి కొన్నిసార్లు ఆశ్చర్యమేస్తుంటుంది. అలాగే భారత్, రష్యా సంబంధాలు నిరంతరం అభివృద్ధి చెందుతున్నాయి. మోదీ అనుసరిస్తోన్న విధానాలే అందుకు గ్యారంటీ' అని ప్రధానిపై పుతిన్ ప్రశంసలు కురిపించారు. ఓ - ఇంటర్వ్యూలో భాగంగా ఆయన హిందీలో మాట్లాడటం ఆశ్చర్యపరుస్తోంది. కృత్రిమ మేధ సహాయంతో అనువాదం చేయడం వల్లే అది సాధ్యమైందని ఆయన్ను ఇంటర్వ్యూ చేసిన మీడియా సంస్థ వెల్లడించింది.



గతంలో కూడా పలు సందర్భాల్లో మోదీ విధానాలను పుతిన్ అభినందించారు. మోదీ సారథ్యంలో భారత్ చాలా పురోగతి సాధించిందన్నారు. ఆయన దేశభక్తుడని అభివర్ణించారు. "మేకిన్ ఇండియా' ఆలోచన ఆర్థికంగా, నైతికంగా చాలా కీలకమైంది. భవిష్యత్తు భారత్‌తో. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అయినందుకు భారత్ గర్వించాలి" అని పుతిన్ వ్యాఖ్యానించారు. 45 సెకన్ల క్లిప్ ఇప్పుడు వేలకొద్ది వ్యూస్ సాధిస్తుంది.

# ఇరాక్‌లో అమెరికా రాయబార కార్యాలయంపై రాకెట్లు

ఇరాక్ రాజధాని బాగ్దాద్ అమెరికా రాయబార కార్యాలయం శుక్రవారం తెల్లవారుజామున రాకెట్లతో దాడి జరిగింది. గాజాపై ఇజ్రాయెల్ బాంబు దాడికి వాషింగ్టన్ మద్దతు ఇవ్వడంతో ఈ ప్రాంతం అంతటా అమెరికా సైనికులు, సంస్థాపనలు దాడికి గురయ్యాయి.



అమెరికన్ రాయబార కార్యాలయాన్ని టార్గెట్ చేసుకుని రెండు రాకెట్లను ప్రయోగించారు. ఇవి డిస్ట్రిక్ట్ హౌసింగ్ గవర్నమెంట్, దౌత్య భవనాలకు దూరంగా పడినట్లు ఇరాక్ భద్రతా అధికారి తెలిపారు. అయితే ఈ రాకెట్లతో దాడి ఎవరు చేశారనే దానికి ఇప్పటి వరకు ఎవరూ బాధ్యత వహించలేదు. అక్టోబర్ 7న ప్రారంభంలో ఇజ్రాయిల్-హమాస్ యుద్ధం ప్రారంభం తర్వాత మిడిల్ ఈస్ట్ దేశాల్లో ఉద్రిక్తతలు ఏర్పాడ్డాయి. ఇజ్రాయిల్, అమెరికా మద్దతు నిలుస్తుండటం అక్కడి ఇస్లామిక్ మిలిటెంట్ గ్రూపులకు నచ్చడం లేదు. దీంతోనే అమెరికాను టార్గెట్ చేసి దాడులు చేశారని తెలుస్తోంది. అక్టోబర్ మధ్య నుంచి ఇరాక్, సిరియాలోని ఇతర ప్రాంతాల్లో అమెరికన్, సంకీర్ణ దళాలపై ఇరాన్ అనుకూల శక్తులు రాకెట్లు, డ్రోన్ దాడులకు పాల్పడ్డాయి. ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులను నిరోధించేందుకు ఇరాక్‌లో దాదాపుగా 2500 మంది, సిరియాలో 900 మంది యూఎస్ సైనికులు ఉన్నారు.

గత వారం ఇజ్రాయిల్-హమాస్ సంధి ఒప్పందం ముగియడంతో ఇరాన్ మద్దతు ఉన్న హమాస్, హిజ్బుల్లా వంటి ఉగ్రవాద సంస్థలు అమెరికా, సంకీర్ణ బలగాలపై దాడులకు పాల్పడుతున్నాయి. అయితే ఈ దాడులు ఇరాక్ లోని ఇస్లామిక్ రెసిస్టెన్స్ అనే గ్రూపు బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించింది. ఈ దాడులకు వ్యతిరేకంగా యూఎస్ దళాలు ఇరాన్, సిరియాల్లోని పలు లక్ష్యాలపై దాడులు చేశాయి. ఇరాక్ ప్రధాని మహ్మద్ షియా అల్ సుడానీ, యూఎస్ విదేశాంగా కార్యదర్శి ఆంటోని బ్లింకెన్‌తో మాట్లాడిన తర్వాత రోజు అమెరికన్ ఎంబసీపై రాకెట్ దాడి జరగడం గమనార్హం.

# స్టూడెంట్ వీసా డిపాజిట్‌పై కెనడా కీలక నిర్ణయం!

కెనడా వెళ్లే అంతర్జాతీయ విద్యార్థులపై అక్కడి ప్రభుత్వం నిబంధనలను కఠినతరం చేస్తోంది. స్టడీ పర్మిట్ కోసం దరఖాస్తు చేసుకొనే విద్యార్థుల ఆర్థిక సంసిద్ధతను పెంచేందుకు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో స్టూడెంట్ డిపాజిట్‌ను భారీగా పెంచింది. దీనిని ప్రస్తుతమున్న 10,000 డాలర్ల నుంచి 20,635 దాలర్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. జనవరి 1, 2024 నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది.

కెనడాలో జీవన వ్యయం విషయంలో అంతర్జాతీయ విద్యార్థులు పలు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. అందుకే జీవన వ్యయ పరిమితిని సవరిస్తున్నాం. తద్వారా ఇక్కడి పరిస్థితులను వారు అర్థం చేసుకోగలరు. విద్యార్థుల అవసరాలకు తగిన వసతి కల్పనకు ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నాం. ఆర్థిక బలహీనత, దోపిడీ నుంచి అంతర్జాతీయ విద్యార్థులను తాజా నిర్ణయాలు రక్షిస్తాయి" అని కెనడా ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ పేర్కొన్నారు. తాజా నిర్ణయం కేవలం పెరుగుతోన్న జీవన వ్యయానికి సంబంధించే కాకుండా తగిన వసతిని పొందడంలోనూ అంతర్జాతీయ విద్యార్థులకు దోహదపడుతుందన్నారు. వీటితోపాటు అంతర్జాతీయ విద్యార్థులు క్యాంపస్ బయట పని పరిమితిపై ఇచ్చిన మినహాయింపును వచ్చే ఏడాది ఏప్రిల్ 30వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే కెనడాలో ఉన్నవారితోపాటు డిసెంబర్ 7నాటికి దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఇది వర్తిస్తుందన్నారు.

కెనడాలో ఉన్నత చదువుల కోసం దరఖాస్తు చేసుకునే వారికి అవసరమైన జీవన వ్యయం డిపాజిట్‌ను అక్కడి ప్రభుత్వం కొన్నేళ్లుగా మార్చలేదు.




స్టూడెంట్ క్యాడ్ కింద నివాస, వసతి కోసం ఒక్కో దరఖాస్తుదారుడు 10వేల డాలర్లు డిపాజిట్ చేయాలి. కాలక్రమేణా జీవన వ్యయం పెరగడంతో విద్యార్థులు ఇక్కడకు చేరుకున్న తర్వాత అవి. సరిపోవడం లేదని కెనడా ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో వీటి కోసం 20,635 దాలర్లు ఉన్నట్లు దరఖాస్తుదారుడు చూపించాల్సి ఉంటుంది. తొలి ఏడాది ట్యూషన్ ఫీజు, ప్రయాణ ఖర్చులకు ఇది అదనం. జనవరి 1, 2024 తర్వాత కొత్తగా దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు ఈ మార్పు వర్తిస్తుందని కెనడా ఇమ్మిగ్రేషన్ విభాగం ఓ ప్రకటనలో తెలిపింది.

# ఇజ్రయెల్-హమాస్ భీకర పోరులో 17వేలు దాటిన మరణాలు

ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో గాజా స్ట్రిప్‌లో కనీసం 17,177 మంది మరణించారని హమాస్ ఆధ్వర్యంలోని పాలస్తీనా భూభాగంలోని ఆరోగ్య మంత్రిత్వ శాఖ గురువారం తెలిపింది. దక్షిణ ఇజ్రాయెల్‌లో హమాస్ చేసిన ఆకస్మిక దాడి తర్వాత యుద్ధం చెలరేగిన రెండు నెలల నుండి గాజాలో తీవ్రమైన ఇజ్రాయెల్ బాంబు దాడులు కొనసాగుతున్నందున గత 24 గంటల్లో 350 మంది మరణించారని తెలిపారు. అక్టోబరు 7 దాడుల తర్వాత ఇజ్రాయెల్, హమాస్ మధ్య అత్యంత రక్తపాత యుద్ధం 63వ రోజుకు చేరుకోగా, గాజాలో మరణించిన వారి సంఖ్య 17,177కి చేరుకుంది. థాయ్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. 46,000 మంది గాయపడ్డారు. ఖాన్ యునిస్, పరిసర ప్రాంతాలలో ఫైటర్ జెట్‌లు, సైనిక ట్యాంకులు కూడా నిరంతరం కాలిపోతున్నాయి. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేందుకు అంబులెన్స్‌లు రంగంలోకి దిగాయి. అది కూడా సాధ్యం కాదని 'అల్ జజీరా' నివేదించింది.

హమాస్ ముఖ్య నేతల అడ్డాగా భావిస్తున్న గాజా స్ట్రిప్ లోని రెండో అతి పెద్ద నగరమైన ఖాన్ యూనిస్‌పై విరుచుకుపడుతోంది. బాంబుల వర్షం



కురిపిస్తోంది. సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాల్సిందిగా పౌరులను హెచ్చరిస్తూ ఖాన్ యూనిస్‌లోని హమాస్ అధినేత యాహ్యా సిన్వర్కు చేరువవుతోంది. సిన్వర్ నివాసాన్ని ఐడీఎఫ్ బలగాలు చుట్టుముట్టాయని ప్రధాని నెతన్యాహు తెలిపారు. అయితే తాము ముట్టడించిన ప్రాంతంలో హమాస్ అధినేత లేరని ఐడీఎఫ్ తెలిపింది.

### ఇజ్రాయెల్‌కు మద్దతు కొనసాగుతుంది: బైడెన్

ఇజ్రాయెల్‌కు తమ మద్దతు కొనసాగుతుందని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పునరుద్ఘాటించారు. అయన జోర్డాన్ రాజు అబ్దుల్లా-IIలో ఫోన్‌లో మాట్లాడారు. వీరు గాజాలో ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. ఈ సందర్భంగా బైడెన్ మాట్లాడుతూ "గాజాలోని పాలస్తీనా వాసులకు మానవీయ సాయం మరింత పెంచేందుకు కట్టుబడి ఉన్నాం" అని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో శాంతి సుస్థిరతలపై కలిసి పనిచేయడం ఆపకూడదని ఇరువురు నేతలు నిర్ణయించారు.

హమాస్ ముఖ్య నేతల అడ్డాగా భావిస్తున్న గాజా స్ట్రిప్ లోని ఖాన్ యూనిస్ను ఇజ్రాయెల్ బాంబులతో విరుచుకుపడుతోంది. సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాల్సిందిగా పౌరులను హెచ్చరించింది.. ఇక్కడ హమాస్ అధినేత సిన్వర్ నివాసాన్ని ఐడీఎఫ్ బలగాలు చుట్టుముట్టాయని ప్రధాని నెతన్యాహు తెలిపారు.

## మీకు 18 ఏళ్లు వస్తున్నాయా?

# ఇంకా ఓటు నమోదు చేసుకోలేదా?

# అయితే ఈ అవకాశం మీకోసమే!




మీ పాస్ పోర్టు ఫోటో, వయసు ధ్రువపత్రం, నివాస/చిరునామా ధ్రువపత్రాలు, మొబైల్ ఫోన్ దగ్గర పెట్టుకోండి

https://ceoandhra.nic.in వెబ్ సైట్ కు వెళ్ళండి new registration for general votersకు వెళ్లి ఫారం-6 ను నింపండి

ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేసి సబ్‌మిట్ బటన్ క్లిక్ చేయండి

అప్లికేషన్ నంబర్‌ను పదిల పరుచుకొండి గుర్తుంచుకోండి...

**ఓటరు నమోదుకు ఆఖరు తేదీ డిసెంబర్ 9, 2023**

ఓటు విషయంలో మీ సందేహాలకు టీడీపీ సాయం కావాలా?

# 89191 96329

నెంబరుకు కేవలం వాట్సాప్ సందేశం పంపండి